302401.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.



ఆంధ్రపత్రిక



Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 347

విజయవాడ, గురువారం 25-3-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

కేరళలో తిరిగి రాష్ట్రపతి పరిపాలన విధింపు: కొత్త శాసనసభ రద్దు

ఏ పార్టీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయలేని పరిస్థితి ఫలితం

గవర్నర్ సిఫార్సును అనసరించి చర్య గైకొన్నట్టు లోక్‌సభలో నందా ప్రకటన

పార్లమెంటు ఉభయ సభలలో ప్రతిపక్షాల నాయకుల నిరసన

న్యూఢిల్లీ, మార్చి 24:

కేరళలో రాష్ట్రపతి పరిపాలన కొనసాగింపుకు ఉద్దేశిస్తూ రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ నేడు అధికార ప్రకటనను జారీ చేశారు. ఈ ప్రకటన రీత్యా కేరళ నూతన శాసనసభ రద్దు అయినది.

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగల సితిలో ఏ పార్టీ లేదని కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి నుండి అందిన నివేదికను పురస్కరించుకొని రాష్ట్రపతి పాలన కొనసాగింపునకు నిర్ణయం జరిగింది.

మంత్రివర్గ నిర్మాణానికి గల అవకాశాలన్నింటిని పరిశీలించిన పిమ్మటనే ఏ పార్టీకీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం సాధ్యపడదనే నిర్ణయానికి రాష్ట్ర గవర్నర్ వచ్చారని శ్రీ నందా లోక్‌సభలో ప్రకటించారు. రాజ్యసభలో దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ హాథీ అదే ప్రకటన చేశారు.

రాష్ట్రపతి అధికార బాధ్యతలను నిర్వహిస్తున్న ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ఈ ప్రకటనపై సంతకం చేశారు.

"రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఏర్పాటుపై 1964 సెప్టెంబరు 10 నాడు జారీ చేసిన ఉత్తర్వును నేడు రద్దు చేస్తూ రాష్ట్రపతిగా వ్యవహరిస్తున్న ఉపరాష్ట్రపతి ఈ ప్రకటనలో తెలియజేశారు. రాజ్యాంగం 356వ అధికరణ క్రిందరాష్ట్రంలోరాష్ట్రపతి పాలనను అమలు చేస్తూ నేడు మరల ఆయన కొత్త ఉత్తర్వును జారీ చేశారు. ఈ అధికరణను అనుసరించి కేరళ ప్రభుత్వ విధులన్నవిని రాష్ట్రపతి నిర్వహిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాల నన్నిటిని పార్లమెంటు నిర్వహిస్తుంది. శాసనసభ రద్దుతో సహా ఇతర చర్యలు తీసుకువేందుకు ఈ అధికరణ ప్రకారం రాష్ట్రపతికి అధికారమున్నది.

నందా ప్రకటన

కేరళ ప్రభుత్వ నిర్ణయాన్ని వివరిస్తూ లోక్‌సభలో దేశీయాంగశాఖ మంత్రి

(మిగతా 5 వ పేజీలో)

కాంగ్రెసేతర మంత్రివర్గాన్ని నిరాకరించడమే కేంద్ర ఉద్దేశం

కేరళ రాజకీయపక్షాల నాయకులవ్యాఖ్యలు

త్రివేండ్రం, మార్చి 24 : కేరళలో రాష్ట్రపతి పరిపాలనను పొడిగింపు ఉత్తర్వుపై రాష్ట్రంలోని కాంగ్రెసేతర పక్షాల నాయకులు నిశితంగా విమర్శిస్తూ నేడు వ్యాఖ్యలు చేశారు.

కేరళలో కాంగ్రెసేతర మంత్రివర్గం ఏర్పాటు కానీయ రాదనే కేంద్ర యత్నాలలో తుదిచర్యగా రాష్ట్రపతి పరిపాలన పొడిగింపు ఉత్తర్వును పరిగణించవలసి ఉన్నదని కర్ణాటకలోని పార్టీ కార్యదర్శి శ్రీ బి. వెలింగ్డన్ నేడిక్కడ ప్రకటించారు.

శాసన సభను రద్దు చేసి రాష్ట్రపతి పాలనను విధించడాన్ని కేరళ ప్రజలు తీవ్రంగా నిరసించ గలరని సిపిఐ కార్యదర్శి శ్రీ అచ్యుతమేనన్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పరిపాలించే అవకాశం లేదనగనే రాష్ట్రపతిపాలనను విధించినట్లు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

యస్ యస్ పి. నాయకుని వ్యాఖ్య

రాజ్యాంగానికి అనుగుణమా కాదా అనే కాక కేంద్ర ప్రభుత్వం కేరళలో రాష్ట్రపతి పరిపాలనను కొనసాగించటం ఎంత వరకు సముచితమనే విషయం కూడా పార్లమెంటు పరిశీలించాలని యస్. యస్. పి. కేరళ శాఖ అధ్యక్షుడు శ్రీ కె. చంద్రశేఖరన్ సూచించారు.

మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసి శాసన సభా విశ్వాసాన్ని చూరగొనగలమని నాలుగు పార్టీలు తెలిపిన సందర్భంలో కానీసం వారికటి అవకాశాన్ని అయినా కల్పించి ఉండవలసిందని ఆయన అన్నారు. అది విఫలమైతే అందుకు శాసన సభ బాధ్యత వహించి ఉండేదని ఆయన అన్నారు.

కాంగ్రెసుకు మెజారిటీ రాకపోతే రాష్ట్రపతి పాలన కొనసాగుతుందని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ వాయకులు బాహాటంగా చెప్పారని ఆయన అన్నారు. కాంగ్రెసేతర మంత్రివర్గం ఏర్పాటు విషయం ఎన్నికల అనంతరం కేరళలో తిరుగుబాటు కాంగ్రెస్ వైఖరి ఏ మాత్రం సహాయకారిగా లేదని ఆయన అన్నారు. కాంగ్రెసేతరులు కాంగ్రెస్ పతిలేకుండ మద్దతులో సంకీర్ణాలు సంపాదించుకొన్న తిరుగుబాటు కాంగ్రెసు, అధికార కాంగ్రెసును లాలించే వైఖరిని అవలంబించిందని ఆయన అన్నారు.

ప్రజాసామ్యానికిసవాలు

జోషి ప్రకటన

లక్నో, మార్చి 24: కేరళలో రాష్ట్రపతి పాలన కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం దేశంలోని ప్రజాస్వామిక పక్షాలకు ఒక సవాలు వంటిదని అఖిలభారత సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్. జోషి అన్నారు.

నిన్న ఆయన పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్రం అవలంభించే ఖచ్చితంగా వైఖరిని కొనసాగించేయరాదని అన్నారు.

"కాంగ్రెసేతర ప్రజాస్వామ్య ప్రభుత్వం కేరళలో ఏర్పడగలదో లేదోనని ఎటువంటి కేరళ ఎన్నికలలో ఉత్సుకమైన విధాన సమస్య తీసుకొని కేరళ ప్రజల చిత్తమైన తీర్పు అవారు. తాము ఎన్నుకున్న ప్రతినిధులచే పరిపాలింపబడే అవకాశం ప్రజలకు ఇవ్వకుండా చేయటం ఎలాగ కేంద్ర ప్రజాస్వామ్య పద్ధతికే అంతరాయం కలిగించటమే కాక, ఇకపై కాంగ్రెసు పాలనను ప్రజలనుకోరుకుంటే విధంగా కూడా ప్రవర్తిస్తోంది.

"శ్రీ నంబూద్రిపాద్ నాయకత్వం వహిస్తున్న పార్టీలో కేరళ ప్రజలలో అత్యధిక భాగం విశ్వాసం కనబరచారు కాబట్టి ప్రభుత్వం ఏర్పాటుచేసే బాధ్యత ఆయనపై ఉన్నది. అఖిలభారత కమ్యూనిస్టులు వైఖరినుండి ఆర్థిక సహాయం పొందుతున్నారని దేశ వ్యవహారాల మంత్రి ప్రజలకు చెప్పటం అన్యాయం.

నాలుగవ పర్యాయం రాష్ట్రపతి పాలన

కేరళలో రాష్ట్రపతి పాలన విధింపు జరగడాని కిది నాలుగోపర్యాయం.

1956 నవంబర్, 1వ తేదీనాడు కేరళ రాష్ట్రం అవతరించేనాటికి, అంతకుపూర్వం నుండి తిరువాన్‌కూర్ – కొచ్చిన్ ప్రాంతంలో అమలులో ఉన్న రాష్ట్రపతి పాలనను మలబార్ ప్రాంతానికికూడా విస్తరించడం జరిగింది.

1957 ఏప్రిల్ 5 న ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు మంత్రివర్గం ఏర్పడడంతో రాష్ట్రపతి పాలన రద్దు అయినది.

కమ్యూనిస్టు మంత్రివర్గం 1959 జూలై 31 న బర్ఖాస్ అయినది. అంతటి నుండి రాష్ట్రపతి పాలన తిరిగి అమలు జరిగింది.

1960లో మధ్యంతర ఎన్నికల అనంతరం కాంగ్రెస్, పి.యస్.పి. మిశ్రమ మంత్రివర్గం అధికారంలోకి రావడంతో రాష్ట్రపతి పాలన తొలగిపోయింది. శ్రీ పట్టంథాను పిళ్ళై నాయకత్వాన ఏర్పడిన మిశ్రమ మంత్రివర్గం 31 నెలలు అధికారంలో ఉన్నది. శ్రీ థానుపిళ్ళై పంజాబ్‌లో గవర్నర్‌గా నియమితులు కావడంతో శ్రీ శంకర్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు.

కాంగ్రెస్ శాసన సభ్యులలో 15 మంది ప్రతిపక్షాలతో చేరి అవిశ్వాస తీర్మానాన్ని బలపరచడంతో శ్రీ శంకర్ మంత్రివర్గం పతనమైనది. తత్ఫలితంగా 1964 సెప్టెంబర్‌లో తిరిగి రాష్ట్రపతి పాలన ప్రారంభమైనది.

విశ్వ విద్యాలయాల చట్టానికి సవరణ

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, మార్చి 24: విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షుల నియామకం, సదవీకాలపరిమితి పైగల నిబంధనలు సవరించటానికి, రాష్ట్రంలో మూడు విశ్వ విద్యాలయాలలో సెనేట్ సభ్యుల సంఖ్య ఒకే తీరుగా ఉండేటట్లును విశ్వ విద్యాలయ చట్టానికి జూన్ శాసన సభలో ఒక సవరణ ప్రవేశపెడుతున్నట్లును ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రకటించారు.

కొన్ని వార్తాపత్రికలలో ప్రచురించబడినట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార 1964 సం. సెప్టెంబరు 27 తేదీన చేసిన ప్రకటనపై ప్రభుత్వం ఎటువంటిచర్య తీసుకోదల్చినదీ యీ శాసనసభ సమావేశం ముగిసే లోపుగా ప్రకటించగలనని ఆయన అన్నారు. ఈ విషయమై ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు నుండి ప్రభుత్వానికి ఒక నివేదిక అందింది. అయితే అందులోని విషయాలు ప్రజాక్షేమం దృష్ట్యా బయటపెట్టడం జరుగదని ముఖ్యమంత్రి అన్నారు.

మాజీ రిజిస్ట్రారు పత్రికా ప్రకటన ఒకటి చేశారన్నది నిజం కాదని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆయన ఆ పదవి విరమించి యున్నపుడు ప్రభుత్వంలో విద్యాశాఖలో సహకార్యదర్శిగా వుంటున్నారని అన్నారు.

రిజిస్ట్రారుచే అనేక ఆరోపణలు చేయబడిన ఉపాధ్యక్షునిపై ప్రభుత్వం ఎటువంటి కర్య తీసుకొనదలచిందని సభ్యుల ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షపదవి ప్రభుత్వాధికారులకి లోబడినది కాదనీ ఆ పదవిని గౌరవించాలని అన్నారు.

శ్రీ పి. సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ ముఖ్యమంత్రి కొత్తగూడెంలోని సింగరేణి గనుల నుండి 38 కంచు రేకులు దొంగిలింపబడ్డాయనీ, వాటి విలువ 6135 రూపాయలని పేర్కొన్నారు. వీటిలో కొన్నిటిని పోలీసులు తిరిగి చేజిక్కించుకొన్నారు. ఈ సందర్భంలో 2 కానిస్టేబుళ్ళు

(మిగతా 5 వ పేజీలో)



రష్యా ప్రయోగించిన 'వోస్కాడ్–2' వ్యోమ నౌక నుండి లెఫ్టినెంట్ కర్నల్ అలెక్సి లియొనోవ్ అంతరిక్షంలోకి దిగి, తేలుతూ తన విధులను నిర్వహిస్తున్నప్పటి చిత్రం. ఇది టెలివిజన్ స్క్రీన్ నుండి తీయబడినది. (యు. పి. ఐ.)

ట్రైనింగ్‌లో టీచర్లకు వేతనాల చెల్లింపు

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినదని శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24: ట్రైనింగ్ పొందుతున్న ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

సభ నిబంధనావళిలో 74వ నిబంధన రీత్యా కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. గిరిప్రసాద్ ప్రవేశపెట్టిన తీర్మానానికి సమాధానం చెబుతూ పై విధంగా ప్రకటించారు. ట్రైనింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు ఎన్నో ఏండ్లుగా పని చేసినప్పటికీ బహు స్వల్పమైన మొత్తాన్నే స్టైపండ్‌గా పొందుతున్నారని శ్రీ గిరిప్రసాద్ పేర్కొన్నారు.

కర్నూలుజిల్లా దేవనబండ గ్రామంలో పోలీసు కాల్పులను గురించే పైన పేర్కొన్న నిబంధనను పురస్కరించుకొని శ్రీయుతులు కె. బి. నారప్ప, పూల సుబ్బయ్య, వి. విశ్వేశ్వరరావు, టి. కె. ఆర్. శర్మ ప్రవేశపెట్టిన తీర్మానంపైకూడా ముఖ్యమంత్రి మరో ప్రకటన చేశారు.

ఆ సంఘటన ముఖ్యతగాదాలకు సంబంధించిందనీ, పరిస్థితిని అదుపులోకి తేవాలని పోలీసులు యత్నించారనీ, ముఖ్యమంత్రి వివరించారు. శ్రీ శివరామరెడ్డి అనేవ్యక్తికి ప్రాణహాని కల్పించాలని నరసన్న అనే వ్యక్తి యత్నించాడనీ, శివరామరెడ్డి రక్షణ కోరుతూ సబ్ ఇన్‌స్పెక్టర్‌ను వాకేసుకొన్నాడనీ, అంతట పోలీసు కానిస్టేబిల్ కాల్పులు జరపగా నరసప్ప భుజంపై గాయం తగిలినదనీ, అలా కానిపక్షంలో సబ్ ఇన్‌స్పెక్టర్ కాని శివరామరెడ్డి కాని మరణించి ఉండేవారనీ ఆయన వివరించారు.

మహాత్మాగాంధీ శతజయంత్యుత్సవాలు

అఖిలపక్షసంఘంనియమిస్తామని కేంద్రమంత్రి చాగ్లా హామీ

న్యూఢిల్లీ, మార్చి 24—మహాత్మాగాంధీ శత జయంత్యుత్సవాలు జరపటానికి, కేంద్ర ప్రభుత్వం ఒక అఖిలపక్ష సంఘాన్ని నియమించగలదని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు లోక్ సభలో హామీ యిచ్చారు.

మానవ హక్కులకోసం మహాత్మాగాంధీ జాతీయంగా, అంతరాలీయంగా సాగించిన కృషికి చిహ్నంగా శత జయంత్యుత్సవాలు జరపటానికి మంత్రి, మిగతా మంత్రులందరితో సంప్రదిస్తారు అని శ్రీ రంగా అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి విధాన మంత్రులలో ఒకరి అధ్యక్షతతో అఖిలపక్ష సంఘం ఏర్పాటు కార్యక్రమాన్ని తయారు చేయగలదని చెప్పారు. ఉత్సవాలు శోభాయమానంగా జరిగేందుకు ప్రభుత్వం ఎంతైనా సహకరించగలదని ఆయన అన్నారు.

హరిద్వార్, మార్చి 23—హరిద్వార్‌లోని గురుకుల్ కాంగ్రీ విశ్వ విద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరంనుంచి తవిశం బోధించడం ప్రారంభిస్తారని, విశ్వవిద్యాలయ వర్గాలవల్ల తెలుస్తున్నది.

"ఇప్పుడు భారత్ అంటే మద్రాసు అని అర్థం!"

న్యూఢిల్లీ, మార్చి 24 : ఇంగ్లీషు భాషమూలంగా, రాజకీయ ప్రాముఖ్యత ఉత్తరప్రదేశ్‌ను విడిచిపెట్టేసి మద్రాసుకు చేరుకుందని లోక్‌సభలోని జనసంఘం పార్టీనాయకుడు శ్రీ యు. ఎమ్. త్రివేది అభిప్రాయపడ్డారు.

ఉత్తరప్రదేశ్ (హిందీ మాట్లాడే ప్రాంతం) యొక్క రాజకీయ ప్రాముఖ్యతను క్రమంగా కీర్తిశేషులయిన శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, "ఇండియా అంటే భారత్. భారత్ అంటే ఉత్తరప్రదేశ్" అని వర్ణించారని, అయితే ప్రస్తుత పరిస్థితి ప్రకారం "ప్రస్తుతం ఇండియా అంటే భారత్. భారత్ అంటే మదరాసు"గా వుందని శ్రీ త్రివేది అన్నారు.

బస్సు ప్రమాదంలో 25 మందికి గాయాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 24 : గుంటూరు జిల్లాలో చిగుతులపాలెం వద్ద నిన్న ఒక టూరిస్టు బస్సు తిరుగబడిపోయి అందులోని 25 మంది యాత్రికులు గాయపడ్డారు.

వారిలో ముగ్గురు స్త్రీలు, ఒక పురుషుని పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు తెలుస్తున్నది.

గాయపడిన వారందరిని నిమకొండ ఆసుపత్రిలో చేర్చారు.

పాక్ కాల్పులు ఆగలేదు

ఉధృతం మాత్రం తగ్గినట్లు ప్రభుత్వ వర్గాల ప్రకటన

కలకత్తా, మార్చి 24 : కూచ్—బీహార్ ప్రాంతంలో పాకిస్థాన్ కాల్పులను విరమించినట్లు సమాచారం అందినమాట నిజం కాదని కలకత్తాలోని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు నేడు ప్రకటించాయి. అతే పాకిస్థానీ కాల్పుల ఉధృతం మాత్రం క్రమేణా తగ్గుతున్నదని వా రన్నారు.

గత సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్య ఉపశమనం కనిపించినా, ఆతర్వాత మెక్లీగంజ్ వద్ద పాకిస్థానీయులు ఆగి ఆగి కాల్పులు జరిపినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అర్ధరాత్రి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

తొలివార్తలు

మెక్లీగంజ్ సరిహద్దువద్ద గతరాత్రి అంతా పాకిస్థాన్ దళాలు ఆగి ఆగి కాల్పులు జరిపినట్లు రాష్ట్ర ప్రభుత్వ సచివాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్ పోలీసులు తిరిగి కాల్పులు జరిపారు. గతంలోవలెనే పాకిస్థాన్ దళాలు మోర్టారులను ఉపయోగించాయి.

ఒక ప్రభుత్వ ప్రతినిధి చెప్పినదాన్నిబట్టి గత మధ్యాహ్నం కాల్పులలో కొంత ఉపశమనం కనిపించినట్లు తెలుస్తున్నది.

శ్రీ ఆలపాటిపై హక్కుల తీర్మానం త్రోసివేత

కమ్యూనిస్టుల వాకౌట్

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్ 5, మార్చి 24:

సంజీవరెడ్డినగర్‌లో గృహాల కేటాయింపును గురించి శాసనసభలో పురపాలక వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చేసిన ప్రకటనపై సభా హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించే వీలు లేదని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు తీర్పు ఇచ్చారు. సభాపతి నిర్ణయానికి నిరసనగా నితవాద కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీల సభ్యులు సభనుండి బయటికి వెళ్ళిపోయారు.

సభాపతి తీర్పుకు నిరసన తెలుపుతూ ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేయడం మన రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఇదే మొదటి సారి.

సంజీవరెడ్డినగర్‌లో గృహాల కేటాయింపును గురించి శాసనసభలో శ్రీ ఆలపాటి తప్పు ప్రకటన చేశారనీ, అవిధంగా ఆయన శాసనసభను తప్పుత్రోవను పట్టించారనీ, అందువల్ల ఆయనపై సభాహక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించదలిచామనీ, శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, తెన్నేటి విశ్వనాథం, పి. రాజగోపాలనాయుడు, వావిలాల గోపాలకృష్ణయ్య తెలిపారు.

అయితే శ్రీ ఆలపాటిపై సభాహక్కులతీర్మానాన్ని ప్రతిపాదించడానికి గాని, ఈ విషయాన్ని విచారణ చేసేందుకు, హక్కుల సంఘానికి నివేదించడానికి గాని ప్రాథమిక కేసు ఏమీ లేదని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.

సభాపతి తీర్పు ఇచ్చిన వెంటనే ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు లేచి, ఏదో విషయం వివరించాలని ప్రయత్నించారు. కాని సభాపతి తీర్పు ఇచ్చిన తర్వాత ఆ విషయంపై చర్చ జరిగే వీలు లేదని చెప్పి, సభ్యుడు మాట్లాడడానికి సభాపతి అంగీకరించలేదు.

అంత శ్రీ వెంకటేశ్వర్లు నాయకత్వాన నితవాద కమ్యూనిస్టు పార్టీ సభ్యులు బయటికి వెళ్ళిపోయారు. వీరిని స్వతంత్రపార్టీ సభ్యులు అనుసరించారు.

సభాపతి తమ తీర్పులో హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించదలచిన సభ్యుల వాదనలను, ప్రతిపక్షంవారి ఆరోపణను ఖండిస్తూ శ్రీ ఆలపాటి చేసిన ప్రకటనను ప్రస్తావించి యిలా అన్నారు :

"మంత్రిపై నిరుక్షేపమైన ఒక ఆరోపణ చేశారు. కాని ఈ విషయానికి సంబంధించిన శాసనసభా కార్యక్రమ రికార్డును బట్టిచూస్తే, మంత్రి చేసినట్లు ఆరోపించిన ప్రకటనను ఆయన చేయలేదని స్పష్టం అవుతోంది. శ్రీ వెంకట సత్యనారాయణ చేసిన నిరుక్షేపమైన ఆరోపణలకు ఆయన పరిపాటిగానో, లేక వ్యక్తిగత కారణాలవల్లనో సమాధానం యివ్వకుండా తప్పించుకోవాలనే ఆయన చూశారు. అయితే అధికమైన ప్రకటన చేసినట్లేనని అరాన్ని తీసినట్లయితే, ఆ ప్రకటన సభా హక్కులకు భంగకరమైనదో, కాదో పరిశీలించవలసి ఉంది.

"అధిక సంతోషం, లేదా ఆందోళన లేదా ఉద్రేకం కారణంగా సభ్యులు వివిధ, పరాలనుండి అందిన సమాచారంలోని నిజానిజాలను తెలిసికొనకుండా ప్రకటనలు చేయడం పరిపాటి అని అందరికీ తెలుసు. పైగా ఆ ప్రకటనలు అవాస్తవికతకు దారి తీయగా ఉంటాయి. అలాంటి ప్రతి ప్రక

(మిగతా 2 వ పేజీలో)

నాగభూమి-బర్మా సరిహద్దులో భారత సేనలకు హెచ్చరిక

పాక్‌లో శిక్షణ పొందిన విద్రోహులు నాగభూమిలో ప్రవేశానికి ప్రయత్నం

కొహిమా, మార్చి 24 : పాకిస్థాన్‌లో శిక్షణ పొందిన 1500 నాగ విద్రోహులు తిరిగి నాగభూమిలో ప్రవేశించాలన్న తలంపులో నాగభూమి–బర్మా సరిహద్దు ప్రాంతాలలో కేంద్రీకృతం అవుతున్నారన్న వార్తలపై ఆ సరిహద్దు పొడవునా ఉన్న భారత రక్షణ సేనాన్ని సంసిద్ధంగా ఉండవలసి ఆదేశించారు.

ఈ విద్రోహులు నవీన ఆయుధాలతోను, పేలుడు సామగ్రితోను వస్తున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

వీరు తూర్పు పాకిస్థాన్ నుండి బర్మాలోని చిండ్విన్ నది ద్వారా సరిహద్దు ప్రాంతానికి వస్తున్నట్టు అనుకుంటున్నారు. బర్మా, మణిపూర్ సరిహద్దుక సమాంతరంగా చిండ్విన్ నది ప్రవహిస్తోంది. విద్రోహులు గత 15 రోజులుగా మణిపూర్‌లో ప్రవేశించాలని ప్రయత్నాలు చేస్తున్నారు, కాని సఫలం కాలేకపోయారు. మణిపూర్‌లో కొన్ని ప్రాంతాలను ప్రమాద ప్రాంతాలుగా ప్రకటించి, సరిహద్దు రక్షణ చర్యలను భారత దేశం పటిష్ఠం చేయడంవల్ల విద్రోహుల ఆటలు సాగలేదు.

నాగభూమిలోనికి విద్రోహులు చిన్న చిన్న జట్లుగా ప్రవేశించడానికి ప్రయత్నించవచ్చని కూడా విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

ఈ ప్రాంతంలో వర్షాలు ప్రారంభిస్తే చదంలో ఈ మూడు మైళ్ళన పొంగతనంగా దాటడం విద్రోహులకు అంత కష్టం కాదని ఈ వర్గాలవారు చెప్తున్నారు.

యం చేయాలని పబ్బు కాదు"

సి. కొండయ్య హెచ్చరిక

ఇందులో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. మన ముడి పదార్థాలను వాడక వస్తువులుగా తయారు చేసే యంత్రాలను స్థాపించాలి. ఎక్కడి నుంచో ముడిపదార్థాలు తెచ్చుకుని ఇక్కడ ఫ్యాక్టరీ పెట్టుకోవడం కూడదు. ఫలానా ప్రాంతంలో, ఫలానా ప్రాజెక్టు పెడితే ఎంత గిట్టుబాటు అవుతుందో చూడాలి. లాభం చూడకుండా పరిశ్రమను పెట్టేస్తే మంచిదిగాదు. ఏదో పరిశ్రమ పెట్టామంటే పెట్టామనికాక, సరియైన దృష్టితో పరిశ్రమలను పెంపొందించాలి. కొన్ని సిద్ధాంతాలు బుర్రలో పెట్టుకుని కొన్ని నినాదాలు చెయ్యడం వల్ల లాభం లేదు. జాతీయం చెయ్యడం, సామ్యవాదం అనే వట్టి వూతపదాల వల్ల లాభం లేదు. ఈ మాట చెబితే నన్ను అభివృద్ధి నిరోధకుడని కూడా కొందరు అంటే అనవచ్చుగాక. మన రాష్ట్రానికి చెందిన వారు కొందరు ఇక్కడికి వచ్చి పరిశ్రమలు పెడతామంటే ఎందుకు అడ్డుకోవాలి ? విదేశాల సహాయం పనికి వచ్చినప్పుడు ప్రక్క రాష్ట్రాల వారి సహాయం ఎందుకు పనికి రాదు ? అది అభివృద్ధి నిరోధకం ఎలా అవుతుంది ? ప్రభుత్వం నడిపే పరిశ్రమల కన్నా ప్రైవేట్ యజమానుల పరిశ్రమలే బాగా ఉన్నవని మనకు అనుభవం, చరిత్ర తెల్పుతున్నవి.

"ప్రభుత్వ పరిశ్రమలను నడిపేవారు ఎవరు ? ఏ. ఐ. ఎ. ఎస్. ఉద్యోగి ? అతనికి పరిశ్రమలలో అనుభవం ఉన్నదా ? లేదు. ప్రత్యేకానుభవం కలవారు పరిశ్రమను పెడితే నెగ్గుతుందా ? ప్రభుత్వ పరిశ్రమలలో ఒక చోట రు 10 కోట్లు పెట్టి కోటి లాభం రావటం గొప్పకాదు. వడ్డీ రేటు, అభివృద్ధి పరిశీలిస్తే అది లాభమో, నష్టమో తెలుస్తుంది.

"మంత్రి ఈ విషయంలో ఏమి సాధించాలని యత్నం చేస్తున్నారు? ప్రభుత్వ ప్రైవేట్ పరిశ్రమల మధ్య వ్యవస్థ ఒక దానిని పరిశీలించాలి. ప్రాథమికంగా మన కున్న పరిశ్రమలకు అవకాశం ఎంత ? కేంద్ర సహాయం ఎంత ? ఇవన్నీ దర్యాప్తు చెయ్యాలి. మనకు అరడజను కార్పొరేషన్లు ఉన్నాయి. వాటివల్ల రాదగినంత లాభం రావడంలేదు. లైసెన్సు తీసుకోవడం ఒక ఫ్యాషన్. దాన్ని అమ్ముకోవడం ఒక ఫ్యాషన్. ముడి పదార్థాలు వుచ్చుకుని వాటిని దొంగ మార్కెట్‌లో అమ్ముకోవడం ఒక పద్ధతి. ఇవి సరియైనవి కావు. పారిశ్రామికంగా మన రాష్ట్రంలో అవకాశాలను పరిశీలించాలి. సమగ్రమైన దృష్టితో రాష్ట్రంలో అభివృద్ధి పథకాలు రచించాలి. ఉత్పత్తిని పెంచాలి. రాష్ట్రంలో ఉన్న అసమానత్వాన్ని తొలగించాలి."

శ్రీ రామచంద్రరావు కల్యాణి (కాంగ్రెసు) మాట్లాడుతూ రాష్ట్రంలోని పారిశ్రామిక సహకార సంఘాలపై ప్రభుత్వం ఎక్కువ అజ్మాయిషీ నిర్వహించాలని కోరారు.

శ్రీ సి. డి. నాయుడు (స్వతంత్ర) : "మన రాష్ట్రంలో ప్రాంతీయ అసమానత్వాన్ని తొలగించాలని ముఖ్యమంత్రి, సభాపతి తెల్పిన ప్రతి అక్షరంతో మేము ఏకీభవిస్తున్నాం. ప్రధాన మంత్రి సమాధానం తృప్తికరంగా లేదు. మీరు మాకు చేసే సహాయం చేస్తే గాని ఒక గింజను బయటికివంపించమని మనం పట్టుబడితేతప్ప రావలసిన సహాయం రాదు. మనం ముందు భారతీయులం; వాస్తవమే. ఆంధ్రులమై మనం మనగలిగినప్పుడే మనం భారతీయులం కాగలం. ఆంధ్రను నిర్లక్ష్యం చేశారు. ఇక ముందైనా పరిశ్రమల వికాసానికి కేంద్రం మనకు తోడ్పడాలి.

శ్రీ బండారు నాగభూషణరావు (కాంగ్రెస్) "మంత్రి ప్రసంగం దీర్ఘంగా ఉండి పరిశ్రమల ఎడ వారి శ్రద్ధ కనిపిస్తోంది. చివరకు చూస్తే ఈ ఏడాది పెద్ద మార్పు వచ్చేట్లు కనిపించదు. విదేశీయులకు కనిపించినట్లే మన ప్రభుత్వానికి కూడా పరిశ్రమ అనే సరికి హైదరాబాదు, విశాఖపట్టణం జిల్లాలే కనిపిస్తాయి. 20 జిల్లాలు అభివృద్ధి కావాలి. చిన్న పెద్ద పరిశ్రమలు ఈ రెండు జిల్లాల ప్రక్కనే పెరుగుతున్నాయి. కాని మిగతా జిల్లాలను విస్మరించినట్లే కనిపిస్తుంది. ప్రాంతీయ అసమానత్వం ఉన్నది తొలగించండి అని మనం పోరాడుతున్నట్లు జిల్లాలు రాష్ట్రంతో పోరాడవలసి వస్తోంది.

మంత్రి : తాలూకాలు జిల్లాలతో, గ్రామాలు తాలూకాలతో పోరాడుతాయండీ !

శ్రీ నాగభూషణరావు: "అవును అజంజాహీ మిల్లులో ప్రభుత్వ నిర్వహణ ఉంచుకోవడం వంతోషించ వలసిన విషయం. రు 60 లక్షల ప్రత్తిని ఆజంజాహీ మిల్లుకు కొంటున్నారు. ఇతర రాష్ట్రం నుంచి కొంటున్నారు. ఇది మన రాష్ట్రంలోనే కొనాలి. ఇక్కడ ప్రత్తి పండించే అవకాశాలు పెంచే ప్రతిపాదనలు ఆలోచించారా? కార్మికులు సహకార పద్ధతిన ప్రత్తి పెంచుతామన్నారు. గండి రామవరం అనే చోట రు 10 లక్షలతో ప్రాజెక్టు కడితే ప్రత్తి పండించవచ్చు. ఆజంజాహీ మిల్లుకు పురపాలకసంఘం సరఫరాచేసే గాలనుకు రు 3 ఉన్నది. హిందూ దేశంలో ఎక్కడా ఈ రేటు లేదు.

ఉప సభాపతి : హిందూ దేశం అంటే ఏమిటి ?

శ్రీ నాగభూషణరావు : "హిందూదేశం అనగా ఇండియా. సాంకేతిక నిపుణులకు మనం శిక్షణ ఇచ్చి పరిశ్రమలను పెంచుకోవాలి. పరంగల్లులోని పారిశ్రామికవాడలో 30 వ్యవస్థలు ఉన్నాయి. ఒక్కటీ పని చేస్తున్నట్లు లేదు. అదే విధంగా 40 ఖాదీ పరిశ్రమల క్రింద ఉన్నాయి. అవి అంటే, మంత్రులు వచ్చినప్పుడు హైదరాబాదు నుంచి ఏవో కొనుక్కుని వచ్చి "నువా యిష్" పెడతారు. దీనివల్ల అవినీతి పెరుగుతోంది. పరిశ్రమ పెరగదు. కార్మికులకు తగు సౌకర్యాలు పరిశ్రమలలో కలిగేట్లు చెయ్యాలి.

శ్రీ వి. రామారావు (కాం) : ఏటా ఆరేడు కోట్ల రూపాయల చర్మాల వ్యాపారం జరుగుతోంది. అయిదుకోట్ల చెప్పులు, బూట్లు తయారవుతున్నాయి. ఈ పరిశ్రమ బాగా క్రమంగా వృద్ధికావడానికి ప్రభుత్వం తోడ్పడాలి.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు (కాం) వ్రణాళికా సంఘం పరిశ్రమల వికాసానికి గాంధీ గారు చెప్పిన మార్గానే పోతున్నారా అన్నది పరిశీలించాలి. మరి నిరుద్యోగం ఎంతవరకు పోతోంది ? మనం ఏ పరిశ్రమను పెట్టినా పదిమందికి పని కల్పించేదిగా ఉండాలి. పరిశ్రమల మంత్రి ఉజ్వలంగా పనిచేసే వ్యక్తి. 100 కి 53 పైగా లాభసాటిగాని భూములు సాగు చేస్తున్నారు. వీరికిచ్చే ఋణాలు అయిదు రకాలూ వారికి అందుతున్నాయా ? లేదు. అందువల్ల వారికిచ్చే అప్పులు చిన్నపరిశ్రమలలో భాగంగా పరిగణించరాదా ? భూమిమీద భారం ఎక్కువైం దంటున్నారు. ఆ ఒత్తిడి తగ్గించడానికి ఏమి చేస్తున్నారు ? ఏ పరిశ్రమలు స్థాపించ పరిశీలన జరిపించారు? పరిశ్రమల పరిషత్తు జరిగినప్పుడు శాసన సభ్యులను కూడా ఆహ్వానించి ఉండవలసింది.

శ్రీ వావిలాల : మనకు పరిశ్రమలుంటే పిలిచేవారు.

శ్రీ చలపతిరావు : సర్వేలపై సర్వేలు వస్తున్నాయి. సరియైన, సమగ్రమైన పరిశీలన కావాలి. జిల్లాలలో కమ్మరం, వడ్రంగంలాంటి చిన్న పరిశ్రమలు చేస్తున్నారని చెబుతున్నారు. వ్యవసాయ వృత్తి కల్పించాలనేవారికి పంచాయతీ రాజ్యాధినేతలు ఏమి అవకాశం కల్పించారు ?

విజయవాడ పారిశ్రామికవాడలో 22 వ్యవస్థలలో 12 పనిచేస్తున్నాయి. అవీ నెలలో ఒక్కవారమే. వారంతా భూపాల రాగం ఆలాపిస్తున్నారు. ముడి పదార్థాలు ఇవ్వందే యీ వ్యవస్థలు స్థాపించి లాభం యేమి ? అయితే ఇది విషచక్ర పరిశ్రమ

(మిగతా 5 వ పేజీలో)

ఎ బ వ ము

ఆ ధా ర ము

ndustry achieved
the swift course of time — Shakespeare.

...తనము ఎంతవున్నను వాణ్యతకు కారణము అనుభవము. అనుభవము... ప్రజ్ఞయు ముందుకుపోలేదు. రోడ్డురవాణా పరిస్థితులు, లోడింగు గుణముగ మారుచుండును. ఆ పరిస్థితులకు అనువుగను మరియు తాళుటకు పటిష్ఠత వాటి తయారులోగల హెచ్చుఅనుభవముపై ఆధారపడియుండును ...లను కొన్నారంటే మీరు వాణ్యమును కొన్నట్లే — అది కొన్నితరాబ్దముల బడినది.

Believe an expert; believe one
Who has had experience
— St. Bernard of Cla...

...స్ లిమిటెడ్.
...స్ నాగపూర్

మధ్యతరగతివారి ఇళ్లపై హద్దుమించిఖర్చు పెట్టవచ్చా?

శాసనసభలో అరగంటసేపు మీమాంస

హైదరాబాదు, మార్చి 24 : మధ్యతరగతి ఆదాయాల వారి గృహ నిర్మాణ పథకాల క్రింద కట్టే ఇండ్లకు ఒక్కొక్క దానికి రు. 30 వేలు వంతున ఖర్చు చేయాలని నిశ్చయించారనీ, అయితే గృహనిర్మాణ బోర్డు చట్టాన్ని అతిక్రమించకుండా ఎవరయినా ప్రయివేట్ వ్యక్తి పై నిర్దిష్ట మొత్తాన్ని మించి ఖర్చుచేయవచ్చునా అన్న విషయంపై నేడు శాసనసభలో అర్ధగంటచర్చ జరిగింది.

ఈ విషయంలో అధికార, ప్రతిపక్ష సభ్యులు విభిన్న వ్యాఖ్యానాలు చేశారు. ఈ సంఘటన ప్రశ్నోత్తరాల సమయంలో జరిగింది.

తుదకు సభాపతి తరువాతి ప్రశ్నకు వెళ్లిపోయారు కాని, పురపాలక వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఈ విషయంలో చెప్పిన వివరణతో ప్రతిపక్ష సభ్యులు సంతృప్తి చెందలేదు.

గృహనిర్మాణ చట్టంలోని వివిధ అంశాలను తాము పరిశీలించిన తర్వాత ఈ విషయాన్ని ప్రస్తావించడానికి మరల అవకాశం ఇవ్వగలనని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తెలిపారు.

స్వల్పాదాయ, మధ్యతరగతి ఆదాయాల వారి గృహ నిర్మాణ పథకాలను గ్రామాలకు, తాలూకాలకు, జిల్లాలకు వర్తింపచేయడాన్ని గురించి శ్రీ రామచంద్రరావు దేశపాండే అడిగిన ప్రశ్నపై ఇంతసేపు చర్చ సాగింది.

జిల్లాల, తాలూకాల కేంద్రాలలోను, మేజర్ పంచాయతీలలోను స్వల్పాదాయ గృహనిర్మాణ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి శ్రీ ఆలపాటి జవాబు ఇచ్చారు. మధ్యతరగతి గృహ నిర్మాణ పథకాన్ని జిల్లాల, తాలూకాల కేంద్రాలలో మాత్రమే అమలు చేస్తున్నారు. ఈ రెండు పథకాల వివరాలను మంత్రి శాసనసభకు నివేదించారు.

మంత్రి సమాధానం ఇవ్వగానే ఒక సభ్యుడు లేచి "మధ్యతరగతి ఆదాయ గృహాలపై నిబంధనల ప్రకారం రు. 30 వేలు మించి ఖర్చుచేసే వీలులేదు. గృహనిర్మాణ బోర్డు కేటాయించినచోట ఈ మొత్తాలు మించిన గృహాలను తిరిగి బోర్డువారు స్వాధీనం చేసికొంటారా అని ప్రశ్నించాడు.

ప్రయివేటు వ్యక్తి ఆ యింటిపై ఒక లక్ష రూపాయలవరకూ అయినా అదనంగా ఖర్చుపెట్టుకోవచ్చునని మంత్రి జవాబిచ్చారు.

సభకు నివేదించిన పత్రాలలో ఉన్నదానికన్నా, భిన్నమైన జవాబును మంత్రి యివ్వడంపై తీర్పు చెప్పవలసినదని సభాపతిని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కోరారు.

శ్రీ శ్రీకృష్ణ : నిబంధనలను ఉల్లంఘిస్తున్నందుకు మంత్రిపై సభాపతి ఏమి చర్య తీసుకుంటారు ?

సభాపతి : నిబంధనలు ఏవయినా ప్రభుత్వం వాటిని ఖచ్చితంగా అమలు చేయాలి.

శ్రీ పి. వెంకటేశ్వర్లు : వారు నిబంధనలను ఉల్లంఘిస్తే ?

సభాపతి : అప్పుడు వారు ఫలితాలను అనుభవిస్తారు.

అంతలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జోక్యం చేసికొని నిబంధనలను నేటికీ ఉల్లంఘించలేదనీ, గృహనిర్మాణానికి కొంత మొత్తాన్ని నిర్దిష్టం చేశారనీ, అంటే ఈ పరిమితిని ప్రభుత్వఖర్చు మించరాదనీ అన్నారు.

సభాపతి : గృహాలను కేటాయించడానికి ముందు నిర్ణయించిన పరిమితిని మించి ఖర్చు చేయకూడదు. కేటాయించిన వ్యక్తులకు గృహాలను స్వాధీనం చేసేముందు గృహనిర్మాణబోర్డు పరిమితినిమించిఖర్చుచేసేవీలులేదు.

గృహాల నిర్మాణంపై ప్రయివేట్‌వ్యక్తులు అధిక మొత్తాలను ఖర్చుచేస్తూంటే, గృహనిర్మాణబోర్డు మరింత స్క్రూటినీ చేయవచ్చునని ముఖ్యమంత్రి చలోక్తిగా అన్నారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ : మధ్యతరగతి ఆదాయ గృహాలపై ప్రయివేట్ వ్యక్తులు ఎక్కువ మొత్తాన్ని ఖర్చుచేయడానికి ప్రభుత్వం అంగీకరిస్తే, అనలు ఆ పథకం ఏర్పాటులోని ఉద్దేశమే పూర్తిగా దెబ్బతింటుంది. ఈ పథకం ముఖ్యంగా మధ్యతరగతి వారికి ఉద్దేశించబడింది. వారు ఈ ఋణాన్ని వాయిదాలలో చెల్లించవలసి ఉంది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : గృహాలను కేటాయించడానికి ముందు ఎవరినీ అదనపు ఖర్చు పెట్టడానికి అంగీకరించకూడదు. ఇందువల్ల అవినీతికి ప్రోత్సహిస్తుంది.

సభాపతి : గృహనిర్మాణబోర్డు చట్టంలోని అంశాలను తగినంతగా తెలిసికోకుండా చర్చించడంలో అర్థంలేదు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం వ్యవహరించని పక్షంలో, నిబంధనల కనుగుణంగా ఉండాలని ప్రభుత్వాన్ని శాసనసభ అడగవచ్చు.

శాసనసభలో వాకౌట్

(1 వ పేజీ తరువాయి)

టనమా సభాపాక్కులకు భంగకరమంటే, సభాస్వామ్య మనుగడ చాలా కష్టం అవుతుంది. అయితే కామన్స్ సభలో ఇలాంటి విషయంపై ఏదయినా ఆచారం ఉన్నదేమో తెలిసికొనేందుకు ఎంతో ప్రయత్నించాను. కాని అలాంటి ప్రకటన సభాపాక్కులకు భంగమన్న ఒక్క ఉదాహరణ కూడా లేదు. మనదేశంలోని శాసనసభలకు సంబంధించి, ఇలాంటి రెండు సంఘటనలు వచ్చాయి. ఒకటి శ్రీ మావలంకర్ లోక్‌సభ సభాపతిగా ఉన్నప్పుడు జరిగింది. రెండవది 1958 లో జరిగింది. శాసన సభను తప్పుతోవ పట్టించేందుకు కావాలని తప్పు ప్రకటనలు చేసినప్పటికీ అవి సభాపాక్కులకు భంగకరం కాదనీ, అయితే అవి అనౌచిత్యం, అవివేకం కావచ్చు కాని వాటి పరిష్కారానికి ఇతర మార్గాలున్నాయనీ అప్పుడు తీర్పు ఇచ్చారు. ఈ అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

"పై కారణాలదృష్ట్యా శ్రీ ఆలపాటిపై సభాపాక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించడానికి గాని, ఈ విషయాన్ని విచారణ జరపడానికి పాక్కుల సంఘానికి నివేదించేందుకు గాని తగిన ప్రాథమిక కేసు ఏమీ లేదని నేను భావిస్తున్నాను."

మంత్రులు తప్పు ప్రకటనలు చేసి తప్పించుకొనేందుకు ఈ తీర్పువల్ల అవకాశం వస్తున్నట్లున్నదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అన్నారు.

శ్రీ వెంకటేశ్వర్లును సభాపతి మాట్లాడనీయకుండా, ఆయనను కూర్చోవలసిందని కోరారు. తమ తీర్పు ఇచ్చిన తర్వాత చర్చ జరపడానికిఅంగీకరించేదిలేదని సభాపతితెలిపారు.

శ్రీ వెంకటేశ్వర్లు మరల మాట్లాడడానికి ప్రయత్నించారు. శాసనసభలో తప్పు ప్రకటనలు సభాపాక్కులకు భంగమని తాము నిర్ణయించే పక్షంలో, ఈ విషయంలో అనేకమంది సభ్యులు తప్పు చేసినట్లు చెప్పవలసి ఉంటుందని సభాపతి చెప్పారు.

మరల శ్రీ వెంకటేశ్వర్లు ఏదో చెప్పడానికి లేవబోయారు కాని సభాపతి అంగీకరించలేదు. అంత ప్రతిపక్షం బయటికి వెళ్లిపోతోందని శ్రీ వెంకటేశ్వర్లు ప్రకటించి, తమపార్టీ సభ్యులతో ఆయన సభనుండి వెళ్లిపోయారు. స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు తమపార్టీ సభ్యులతో శ్రీ వెంకటేశ్వర్లును అనుసరించారు.

శాసనసభలో "సత్యంవద" అన్నసూక్తి ఉన్నదేకాని యిక్కడ ఆచరణలో "సత్యం వద" జరుగుతున్నదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సభాపతితో అన్నారు. మంత్రులు తప్పు ప్రకటనలు చేస్తున్నప్పుడు సభ్యుల హక్కులను కాపాడవలసినదిగా ఆయన సభాపతిని కోరారు.

కొంతసేపటి తర్వాత వాకౌట్ చేసిన సభ్యులు తిరిగి సభలోనికి వచ్చారు. ఒక సావధాన తీర్మానంపై ప్రకటన నందర్భంగా ఈ విషయం మరల యా ప్రచ్ఛికంగా ప్రస్తావనకు వచ్చింది. సభాపతి తమ పూర్వాభిప్రాయాన్ని పునరుద్ఘాటిస్తూ, కమ్యూనిస్టు సభ్యుల నుద్దేశించి, "మీరు నా కిచ్చిన గౌరవానికి కృతజ్ఞత" అన్నారు.

ఆకాశవాణి

శుక్రవారం. మార్చి 26 :

హైదరాబాద్ ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 సంకీర్తనం 7.20 గాంధీమార్గము 7.45 వయొలిన్ 8.15 లలిత సంగీతం 8.30 వీణ.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 హిం. వా. 2.00 చిత్రసీమ.

సా. 6.05 ప్రాంతీయ వార్తలు 6.20 బి వరె 7.30 క్రీడాభిరామము 9.30 సాహిత్యసంధిని 9.45 వయొలిన్.

హైదరాబాద్ బి

కడప (265.5 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 6.00 నుండి రా. 9.30 వరకు.

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె.

మ. 12.30 ఎ వరె 2.10 లయవిన్యాసం

సా. 6.00 ఎ వరె 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 జయభేరి 7.45 కర్ణాటక సంగీత కచేరి 8.50 ఎ వరె 9.45 వీణ 10.30 ఎ వరె 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం, 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.20గాంధీ మార్గము 7.45 వీణ 8.15 లలితసంగీతం 8.30 హైదరాబాద్ వరె.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 హిం. వా.

సా. 6.05 ప్రాంతీయవార్తలు 6.15 ప్రస్తుతాంశం 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.45 సంగీత కచేరి 9.30 సాహిత్యసంధిని 9.45 వీణ. 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్ ఎ

(416.7 మీ)

ఉ. 6.45 మంగళ గానం 7.00 తుదిప్పాడల్‌గల్ 7.30 గాంధీ అంజలి 8.00 మధురగీతం.

మ. 1.00 డి. వి. పలూస్కర్ 1.30 గానమంజరి 1.50 గీతమంజరి.2.00 త. వా.

సా. 5.30 ప్రసంగము 6.05 ప్రాంతీయ సెయుదిగల్ 6.20 గ్రామస్థులకు (తమిళం) 7.15 త. వా. 7.30 పొంగియెయుం భారతం 8.50 విరామ సంగీతం 9.00 వాద్యగోష్ఠి 9.15 కదంబం 9.45 సంగీతామృతం 10.30 ప్రసారసమాప్తి.

మద్రాస్ బి

(211.3 మీ)

ఉ. 6.45 ఎ వరె 7.15 సంగీత మంజరి 7.30 నాదస్వరం.

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 1.00 మాదర్ నిగప్పి 1.40 గీతమంజరి.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6.35 శేషాద్రి 7.15 ఇతర ప్రాంత సంగీతం 9.45 పాశ్చాత్య సంగీతం 10.35 ప్రసార సమాప్తి.

SUNBEAM INDUSTRIES
105, Princess St., Bombay-2 BR.

ఆంధ్రప్రదేశ్‌కు మా డిస్ట్రిబ్యూటర్లు : ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, బకింగ్‌హామ్ పేట పి. ఒ. విజయవాడ—2

తప్పిపోయిన ఎదులు

1. కర్రెకన్నె యెద్దు 4 పల్లు గలది. 2. కర్రెకన్నె యెద్దు 6 పల్లు గలది. సమూన గల యెద్దులు కొనకొమ్ముపొట్లాడి చివరిచిట్లినది పాలిబుల్లా అనువాడు) వాయిల్‌వాడు నిమ్మన పల్లె గ్రామస్థుడు, 13—3—65తేదిరాత్రి దొంగతనముతో పట్టుకొనిపోయినాడు. జాడని తెలిసినవారు మాకు తెల్పినయెడల 100—00 రూపాయలు బహుమతి యివ్వబడును. రెడ్డిగూడూర్ సాబ్, రాయచోటి, కడపజిల్లా.

రాజమండ్రి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1965-66 సంవత్సరమునకు స్టేషనరీ సామానులు, సీరాలు, వగైరాలకు గాను మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో కమిషనరు మరియు స్పెషల్‌ఆఫీసరుగారిచే ది.3-4-65 సాయంకాలము 3-30 గంటల వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును. టెండరు షెడ్యూలు ఫారము నూడు రూపాయలు మునిసిపల్ ఆఫీసులో చెల్లించి పొందవచ్చును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

(సం) బాబూర్‌లాల్.
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.
రాజమండ్రి, ది. 18-3-1965.

టెండరు నోటీసు

చేబోలు కో-ఆపరేటివ్ మార్కెటింగు సంఘము పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకా చివనిండ్రకొలను గ్రామములో కట్టిన పచ్చిబియ్యం మిల్లుకు మెషినరీ సరఫరా చేసి బిగింపు చేయువలసియున్నది. సదరు మెషినరీ రోజుకు 400 బస్తాలు (40 టన్నులు) ఆడుటకు సెపనువారీ (Individuval) మోగార్లు, పల్లీలు & పెల్లీలుతో కూడినదై యుండవలెను. మెషినరీ సరఫరా & బిగింపు ఒకే కంపెనీవారు పూర్తి చేయబడవలెను మెషినరీ విభాగములు, వాటి కెదురుగా తయారుతోనూ వార్డు నోటు చేయబడవలెను. పూర్తి మెషినరీ సరఫరాచేసి బిగించి యిచ్చుటకు తీసుకొనుకాలము, సరఫరా చేసిన మెషినరీ కనీసం ఒక సంవత్సరము పనిచేయునట్లు గ్యారంటీ కొటేషన్సులో యివ్వవలెను. కొటేషన్సు డూప్లికేటులో ది15-4-'65వ తేదీ లోపున దిగువ అడ్రసువార్కి పంపవలెను.

(Sd) Ch. P. Murty Raju,
President. M. L. A.
Chebrole Coop Marketing Society
Narayanapuram, T, P. Gudem, Tq.
West Godavari District.

నోటీసు

యిందుమూలమున తెలియపర్చునదేమనగా 1956 కంపెనీ ఆక్టు 25 వ సెక్షన్ ప్రకారం దిగువ పేర్కొనిన నిర్మాణం కానున్న సంస్థలకు "లిమిటెడ్" అనే మాట గాని, "ప్రయివేటు లిమిటెడ్" అనే మాటలు గాని పేరుకు చేర్చకుండా పరిమితమైన లయబిలిటీతో కంపెనీగా రిజిస్టరు చేయబడునట్లు డైరెక్టు చేస్తూ లైసెన్సులు యివ్వవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు దరఖాస్తులు పెట్టుకొనబడినవి.

1. శ్రీ గౌరిశంకర్ గృహ పరిశ్రమల సంఘం, అన్నవరం (పి. ఒ.), తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా.
2. విఘ్నేశ్వర కుటీర పరిశ్రమల సంఘం, అనగానివారి పాలెం, వడింపల్లి పోస్టు, రేపల్లె తాలూకా, గుంటూరు జిల్లా.
3. శ్రీ గజలక్ష్మి ఖాదీ అండ్ విలేజీ యిండస్ట్రీస్, అసోసియేషన్, ఈపూరు పి. ఒ., తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా.
4. శ్రీ సీతారామాంజనేయ కుటీర పరిశ్రమల సంఘం, మేదూరు (పి. ఒ.,) గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా.

సదరు ప్రాంతంలో ఖాదీ గ్రామ పరిశ్రమల ప్రచారమునకు ప్రాధాన్యమిస్తూ స్వస్థమైన ఆర్థిక జీవనమునకు సమానావకాశములను సృష్టించుటకు ఖాదీ గ్రామ పరిశ్రమలను యేర్పాటు చేసి అభివృద్ధిపరచి అసంఖ్యాకముగా అట్టి కార్యకలాపాలలో పాల్గొన్నట్లు ప్రజలకు తోడ్పడుటం ద్వారా సర్వోదయసిద్ధాంతమును ప్రచారముచేయుట.

2. ఉద్దేశించిన కంపెనీల మెమోరాండం ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని పైన తెలిపిన ఆయా అడ్రసులలోచూచుకొనవచ్చును.

3. ఇందుమూలమున తెలియపర్చునదేమన ఏవ్యక్తిగాని, పరంగాని, కంపెనీగాని,కార్పొరేషన్ గాని సదరు దరఖాస్తులను అక్షేపించదలచినచో సదరు అభ్యంతరములను యీనోటీసుప్రచురించబడిన తేదీనగ యిరు 30రోజులలోపం హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపరిశ్రమలశాఖ, గవర్నమెంటు డిప్యూటీ సెక్రటరీకి ఒక జాబు ద్వారా అందచేయవచ్చును.

దరఖాస్తుదారుల పేర్లు :—
1. జన్ను పోతురాజు, అన్నవరం.
2. అనగాని కోటేశ్వరరావు, అనగానివారిపాలెం.
3. కళ్లగుంట సాంబశివరావు, ఈపూరు.
4. ఆదేపల్లి కృష్ణమూర్తి, మేదూరు.

నేషనల్ హాకీపోటీలు;

పంజాబ్ జట్టు ఫైనల్స్‌కు రాక

శనివారంనాడు బొంబాయి జట్టుతో పోటీ

బొంబాయి, మార్చి 24: ఇక్కడ జరుగు తున్న నేషనల్ హాకీ పోటీలలో నిన్న సెమీ—ఫైనల్స్‌లో పంజాబ్ జట్టు, సర్వీసెస్‌జట్టు పై 2—1 గోలు తేడాతో గెలుపొంది ఫైనల్స్‌కు చేరుతున్నది.

శనివారంనాడు జరిగే ఫైనల్స్‌లో పంజాబ్‌జట్టు బొంబాయి జట్టుతో పోటీచేస్తుంది.

నిన్నటి సెమిఫైనల్స్ పోటీ చాలా ఆకర్షవంతంగా పుష్కలదికాని, ఆరుచేలమంది మాత్రమే దీనిని తిలకించారు.

పంజాబ్ జట్టుతో ఇన్‌సైడ్ లెఫ్ట్ గురుదేవ్‌సింగ్, సెంటర్ ఫార్వర్డ్ దర్శన్‌సింగ్‌లు చెరివొక గోలు చేశారు. ఈ రెండు గోలులు ఆట ప్రథమ భాగంలోనే సాధించబడినవి.

ఆట ద్వితీయార్థంలో సర్వీసెస్‌జట్టు పెనాల్టీ కార్నర్ గోల్‌ద్వారా ఒక గోలు సాధించింది. లెఫ్ట్‌బ్యాక్ ప్యారాసింగ్ ఈ గోలు సాధించాడు.

ప్రేమ్‌జిత్‌లాల్‌కు టెన్నిస్ ఛాంపియన్‌షిప్

మద్రాసు, మార్చి 24: నిన్న ఇక్కడ జరిగిన దక్షిణ భారత్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ ఫైనల్స్ పోటీలో రాబి వెంకటేశన్‌పై 6—4 6—2,6—2 సెట్లలో ప్రేమజిత్‌లాల్ గెలుపొందారు. వీరిద్దరూ కూడా డేవిస్‌కప్ ఆటగాండ్రే.

భూపతి 1—6, 6—3, 6—2 స్కోరుతో అమృతరాజును వోడించి జూనియర్స్ సింగిల్స్ టైటిల్ పొందారు.

SANFORIZED

బిన్నీవారి క్రొత్తరకము
చాలాకాలం మన్నే
గే గార్డన్
గాబర్డీన్

ఎంతో అందమైనది... ఎంతో సౌకర్యమైనది

బిన్నీవారి గే గార్డన్ గాబర్డీన్ అందరి అభిరుచులకు అర్హతలకు అనువుగా ఉండేటట్టు ప్రత్యేకంగా రకాలను కావింపబడినది. తెల్లటి తెలుపులోను అందమైన ఏడు ఛాయలలోను లభిస్తుంది. "లాన్‌ఫ్రాక్డ్" అనే ముద్ర వేయబడి ఉంటుంది. మీ సౌష్ఠవానికి తగిన ఉత్తమమైన విలువ.

BINNY & CO. LIMITED, MADRAS

అనుమతించండి ఈ సైన్ బోర్డును ప్రదర్శించే బిన్నీస్ స్టోర్ సుందరత్వ మీకు కావలసిన బిన్నీ వస్త్రాలను కుట్టించుకోవలెను కొనండి.

బి అకింగ్‌హామ్ & కర్నాటక్ కంపెనీ లిమిటెడ్ • బిన్నీ & కంపెనీ లిమిటెడ్, మద్రాసు, వారి అంగ సంస్థ

JWT/BY/2

శ్రీ నందా మీద పరువు నష్టం దావా

శ్రీ భూపేష్‌గుప్తా వేయగలరట

న్యూఢిల్లీ, మార్చి 24: అతివాద కమ్యూనిస్టులపై తీసుకున్న చర్యల సందర్భంగా జనవరి మొదటి తేదీన దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా చేసిన ప్రసంగంపై ఆయనపై కలకత్తా కోర్టులో పరువు నష్టం దావా వేయగలమని రాజ్య సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా చెప్పారు.

ఒక అనుబంధ ప్రశ్న వేసినప్పుడు శ్రీ గుప్తా ఈ విషయాన్ని చెప్పారు. ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో ప్రచారం చేసిన ఈ ప్రసంగం "అప్రతిష్ఠాకరంగా" ఉందని శ్రీ గుప్తా విమర్శించారు.

శ్రీ గుప్తా ప్రశ్నకు సమాధానం ఇవ్వవలసిన అవసరం లేదని డిప్యూటీ మంత్రి శ్రీ పట్టాభి రామన్‌తో సభాధ్యక్షుడు అంగీకరించారు.

—o:o—

1964 లో ఉత్తమ చిత్రంగా 'చారులత'

బెంగాల్ చలనచిత్ర రచయితల నిర్ణయం

కలకత్తా, మార్చి 23: రవీంద్రనాథ్ ఠాగూర్ విరచితమైన "నష్టనీడ్" ఆధారంగా తీసిన 'చారులత' అనే బెంగాలీ చలన చిత్రం 1964 సం. నికి ఉత్తమ చిత్రంగా బెంగాలీ చలన చిత్ర రచయితల సంఘం ఎన్నుకొన్నది.

వచ్చే మే నెలలో కాన్స్‌లో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో భారత దేశం తరపున "చారులత" అధికార పూర్వకంగా పోటీచేస్తున్నది.

"ఆరోహి" "దోస్తీ"లకు రెండు మూడు స్థానాలు, రాష్ట్రపతి బంగారు పతకం గెలిచిన "సెహర్ అవుర్ సప్నా"కు నాల్గవ స్థానం యివ్వాలని బెంగాలీ చలనచిత్ర రచయితల సంఘం నిర్ణయించింది.

జెమినీ వ్యోమ నౌక విహారం దిగ్విజయంగా సమాప్తం

అమెరికా రోదసీయాత్రికులు సురక్షితంగా భూమికి తిరిగి వచ్చినట్టు ప్రకటన

కేప్‌కెనెడీ, మార్చి 24: ఇద్దరు మనుష్యులతో అమెరికా నిన్న ప్రయోగించిన జెమినీ అంతరిక్ష నౌక క్షేమంగా కిందికి దిగివచ్చింది.

అట్లాంటిక్ సముద్రంలో బహామాస్‌కు దగ్గరగా ఈ వ్యోమనౌక "మోలీ బ్రౌన్" సురక్షితంగా దిగింది. వెంటనే వ్యోమగాములకు సహాయపడే హెలికాప్టర్‌విమానం అక్కడికి వెళ్లి వారిని విమానమాపక నౌకపైకి తీసుకొని వచ్చింది.

గ్రీనిచ్ కాలమానం ప్రకారం రాత్రి 7—18 గంటలకు ఈ వ్యోమనౌక దిగినట్టు అంచనా వేయబడింది. ఈ అంచనా సరియైనదయిన పక్షంలో 4 గంటల 54 నిమిషాలలో భూమిచుట్టు మూడు ప్రదక్షిణలు పూర్తి చేసినట్టు కాగలదు.

ఈ రోదసీనౌక గ్రీనిచ్ కాలమానం ప్రకారం నిన్న మధ్యాహ్నం 2—24 గంటలకు అంతరిక్షంలోకి ఎగవబడింది. ప్రయోగించిన అరునిముషాలకు ఇది అంతరిక్షాన్ని చేరుకొన్నది.

ఈ అంతరిక్షనౌకలో ఇద్దరు రోదసీ యాత్రికులు విర్జిల్ గ్రిసమ్, జాన్ యంగ్ వున్నారు.

భూమిమీద కంట్రోలు అధికారి గార్డన్ కూపర్‌తో వ్యోమగామి గ్రిసమ్ మాట్లాడుతూ తమ అంతరిక్షనౌక బాగానే వున్నదని, తమ ప్రయాణం సానుకూలంగా సాగిపోతున్నదని చెప్పారు.

రోదసిలోకి రెండు సార్లు వెళ్లిన వ్యక్తి గ్రిసమ్ ఒక్కడే. 1961 లో ఒకసారి ప్రథమంగా ఈతడు అంతరిక్షయానం చేశాడు.

జాన్సన్ అభినందనలు

తమ అంతరిక్ష విహారాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకొని వచ్చిన వ్యోమగాములు విర్జిల్ గ్రిసమ్, జాన్ యంగ్‌లను అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తదభినందనలు తెలియజేశారు.

ఈ రోదసీ యాత్రికులు విహార నౌక నౌక "ఇంట్రిపిడ్" మీద సురక్షితంగా చేరిన అనంతరం వారితో జాన్సన్ టెలిఫోన్‌లో ప్రసంగిస్తూ అభినందనలు తెలిపిన దృశ్యం టెలివిజన్‌ద్వారా చూపబడింది. అధ్యక్షుని కార్యాలయంముందు గుమికూడిన పత్రికా విలేఖరులకు ఈ రోదసీ యాత్రికుల స్వరాలను "రాడ్‌స్టీకర్లు" ద్వారా ప్రసారం చేసి వినిపించారు.

టెలివిజన్ కెమెరాలవైపు జాన్సన్ తన దృక్కులను ప్రసరిస్తూ, శాంతి తప్ప అమెరికాకు రోదసిలో ఇతర ప్రయోజనాలేవీ లేవని అన్నారు.

ఈ జెమినీ అంతరిక్ష నౌక ప్రయోగాలు చంద్రమండలానికి వెళ్లేందుకు ప్రధానంగా ఉపయోగపడగలవు.

సేనానాయకేకు శ్రీ రాజాజీ అభినందన

మదరాసు, మార్చి 24: సిలోన్ ఎన్నికలలో విజయాన్ని సాధించినందుకు శ్రీ డడ్లీ సేనానాయకేను శ్రీ సి. రాజగోపాలాచారి అభినందించారు. ఆధునికమైన, సరళమైన ప్రజాస్వామిక విధానాలకు అనుగుణంగా నడుచుకునే ఒక పటిష్ఠమైన ప్రభుత్వం సిలోన్‌లో ఏర్పడుతుందనే ఆశను శ్రీ రాజగోపాలాచారి శ్రీ సేనానాయకేకు పంపిన ఒక సందేశంలో వ్యక్తపరిచారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మార్చి 24: కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	66—69
2. చీడ జొన్నలు	
3. ఎర్ర జొన్నలు	58—59
4. మక్కలు	120—122
5. కందులు	79—79.50
6. ఎర్ర కందులు (చిన్నవి)	68—69
7. పెసలు	66—80
8. పసుపు పప్పు	50—64.50
9. అలసందలు	
10. శనగలు	93—94
11. ఆముదాలు	48—51
12. బెల్లము	40—54
13. పిండి	150—200
14. చింతపండు	120—145
15. ఉల్లిగడ్డ	12—17
16. గోధుమలు	90—102
17. ఎర్ర గోధుమలు	80—82
18. మక్క గోధుమలు	81—82
19. కుసుమలు	64—65
20. నువ్వులు	140—180
21. ఇలాలిపలుకు చిన్నది	80—100
22. ఇలాతి పలుకు పెద్దది	128—130
23. ఆవాదాలు	75—76
24. ప్రత్తి గింజలు	45—48
25. మంచి నూనె	22—22.12
26. పెద కందిపప్పు	104—109
27. చిన్న కంది పప్పు	95—98
28. మినపప్పు	82—88
29. పెసర పప్పు	105—110
30. శనగ పప్పు	117—118
31. సిరిశనగ పప్పు	88—94
32. అంక పప్పు	
33. ధనియాలు	147—160
34. ఇలాలికాయ	85—90

వెండి మార్కెట్

హైదరాబాద్, మార్చి 24: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరకులు, సిద్ధి యాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు. 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 271
2. వెండి 10 గ్రాములు రు. 2—75

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, మార్చి 24:

వెండి కిలోగ్రాం	రు. 282—00
వెండి పిల్లం ధర 10 గ్రాములు	రు. 2.85

వేరుశెనగ నూనె

మద్రాసు గడ్డగింపిది చిల్లరగా 100 కిలోగ్రాముల రేటీ	రు. 222—00

వేరుశెనగకాయలు

80 కిలోగ్రాములు

బోలు	
పిడిలర్	
కడ్డై ఎలాటి	రు. 91—00

ఆముదం

100 కిలోగ్రాములు

రిఫైనర్	రు. 190—00

కొబ్బరి నూనె

కిలో ఎల్. ఎస్.	రు. 60—75
ఆరోన్	రు. 60—25
రాజా	రు. 60—25

వేరుశెనగ పిండి

—(72 కిలోగ్రాముల బస్తా రు. 36.00

కంచికచర్లలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్

కంచికచర్ల, మార్చి 24: కృష్ణాజిల్లాలోని కంచికచర్ల గ్రామంలో ఆటో టెలిఫోన్ ఎక్స్ఛేంజిని నిన్న సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సభకు విజయవాడ టెలిగ్రాఫ్ సబ్ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జి. శ్రీహరిరావు అధ్యక్షత వహించారు.

బీహారు ఎస్. జి. వోలచే మూకుమ్మడి సెలవు

ఎస్. జి. వో. ల పిలుపుచే వీధులకు వేరుశెనక్కాయల అమ్మకం

పాట్నా, మార్చి 24: బీహారు రాష్ట్రంలో దాదాపు 80 నుంచి 90 శాతం మంది ఎస్. జి. వోలు బీహారురాష్ట్ర నాన్-గెజిటెడ్ ఉద్యోగుల సమాఖ్య పిలుపు ననుసరించి రాష్ట్ర వ్యాప్తంగా మూకుమ్మడిగా సెలవులు (కాజువల్ లీవు) పెట్టి నిన్న తమ ఆఫీసులకు వెళ్లలేదు.

కనీస సౌకర్యాలకు సరిపోయే విధంగా జీతాలనిమ్మని, అహార ధాన్యాలు, భూములు గృహనిర్మాణాలకు అప్పులు విషయంలో నష్టపోతున్న ఇవ్వమన్న బీహారు రాష్ట్ర పేరిమాల పునర్నిర్మాణ సంఘం చేసిన సిఫారసులను అమలు పరచమని ఈ సమాఖ్య కోరుతోంది.

పాట్నాలో మాత్రం ఇతర జిల్లాలలో వలె ఎక్కువ మంది ఆఫీసులకు వెళ్లలేదు. 80 శాతం ఎస్. జి. వోలు కాజువల్ లీవు పెట్టారన్న సమాఖ్య వర్గాల వార్తలను అధికార వర్గాలు ఖండించాయి.

కచేరీలలో ఉద్యోగస్తులు అయిదువేల మందిలోనూ, మూడు లేదా నాలుగు మంది ఉద్యోగులకు మాత్రమే నిన్న డ్యూటీకి హాజరయ్యారని ఒక ఇంటర్వ్యూలో బీహారు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ టి. పి. సింగ్ నేడు చెప్పారు. (ఈ పబ్లిక్ సెక్టరైన మూడువేల పైచిలుకు ఉద్యోగులలో హాజరైన వారి సంఖ్య చేరలేదు.) ఫ్యూనులలో 30 నుంచి 40 శాతం మంది సెలవు పెట్టారనీ తెలియజేశారు.

ఇదేమి బీహారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే ఎస్. జి. వోలకు సూచించారని ఆరోపించబడుతున్న రీతిగా అన్ని ప్రాంతాలలోను ఉద్యోగస్తుల పుత్రులు వేరుశెనగ కాయలను అమ్మారు. (దాను ఇలా సూచించాడన్న వార్తలను ముఖ్యమంత్రి ఖండించారు.)

అమె అతిథులను ఎవరినీ ఆహ్వానించలేదనా నీ వనేది!

అది ఆమె ఒక్కగానొక్క కుమారుని వివాహమయినాకూడ. కమల విందు చేయాలన్న కుతూహలాన్ని అణచుకున్నది. చాల కొద్దిమంది స్నేహితులకు, బంధువులకు చాల నిరాడంబరమయిన, సామాన్యమయిన భోజనము ఏర్పాటు చేసింది.

కాని చాలమంది వివాహాలలో విరివిగా ఖర్చు చేస్తారు. నిశ్చయంగా, అందువల్ల హాని జరగడంలేదా?

బహుశా వున్నది. పెద్ద విందులంటె అర్థము ఆహారము వృథా చేయడము. ఆహారము నిలువచేసేవారిని, అక్రమ లాభాలు పొందేవారిని అదుపులో పెట్టదలచుకుంటే, మన మిలాంటి విందులను మానుకోవాలము. మనం, మనకు నిజంగా ఎంత అవసరమో అంతే ఆహారము కొనుక్కోవాలి.

వృథా కానీయకండి
ఆహార సమస్యా పరిష్కారానికి తోడ్పడండి

DA 64/614

గంటల పంచాంగం

శ్రీ క్రోధినామ సం. పాల్గుణ బ. అష్టమి
1965 సం. మార్చి 25 గురువారం
సూ॥ అస్త మి: రా. 8—16; మూం: ప. 12-11; వర్జ్యం: ప. 10-26 మొదలు 12-11 వరకు రాత్రి 10—42 మొదలు 12—28 వరకు.

1965 సం. మార్చి 26 శుక్రవారం
శుక్ర॥ అస్త మి: రా. 10—8; పూ. షా: ప 2-32; వర్జ్యం: రా. 11-19 మొదలు 1—5 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం. పాల్గుణ బ. అష్టమి
గురువార

సింహళం ఎన్నికలు

—:o:—

సింహళంలో జరిగిన ఎన్నికల ఫలితాలు ప్రకటితమైనాయి. శ్రీమతి బండారనాయకే పక్షం 'శ్రీ లంక ఫ్రీడమ్ పార్టీ' 41 స్థానాలు మాత్రం గెలుచుకోగలిగింది. యునైటెడ్ నేషనల్ పార్టీ-దీనికి శ్రీ డడ్లీ సేనానాయకే, నాయకుడు—66 స్థానాలు సాధించింది. తక్కిన 9 చిల్లర పార్టీలకు ఈమాత్రం స్థానాలుకూడా రాలేదు. అయితే యివ్వడు శ్రీ డడ్లీపార్టీకి 66 స్థానాలు లభించినా ఇతరులను కలుపుకోకుండా మంత్రివర్గం ఏర్పాటు చెయ్యగల సంఖ్యాబలం దీనికి రాలేదు.

సింహళం పార్లమెంటులో మొత్తం 151 స్థానాలు వున్నాయి ఇవి గాకి మరో ఆరుగురిని గవర్నరు జనరల్ నియమిస్తారు. ఈ నియమించడం ప్రధానమంత్రి అయిన వ్యక్తి సలహాను బట్టి జరుగుతుంది. గనుక అధికారంలోకి వచ్చేవారికి 6 గురి అండ వుంటుంది ఈ విధంగా చూసుకున్నా సింహళంలో ఇప్పుడు సుస్థిర ప్రభుత్వానికి గాని, లేక సైనారిటీ ప్రభుత్వానికి గాని, అవకాశం వున్నదే కాని, పూర్తి మెజారిటీ గల ప్రభుత్వం ఏర్పడే అవకాశం లేదు.

ఈ ఎన్నికలలో ఒక విషయం నిర్ధారణ అయింది. శ్రీమతి బండారనాయకే మొదట అధికారంలోకి వచ్చినప్పుడు ఆ ప్రభుత్వంవల్ల దేశానికి ఎంతో మేలు చేకూరుతుందని సింహళ ప్రజలు ఆశించారు కాని ఆమె ఎలుబడి సాగినకొద్దీ దేశంలో ప్రజాస్వామ్యం అడుగంటి పోవడం మొదలు పెట్టింది. ఆర్థిక స్థితి దుర్బలం కావాగింది. ధరలు పెరిగాయి. ముడుపులు అధికమయ్యాయి ప్రజాస్వామ్య ధర్మంతో బద్ధవిరోధంగా వున్న రాజ్యాలతో అమె నేస్తం కట్టడం మొదలు పెట్టింది ప్రత్యేక స్వాతంత్ర్యాన్ని సాధించి పేయ ఆరంభించింది. దీనితో ఆమె పార్టీలోనే చీలికలు కూడా వచ్చాయి ప్రజలలో ఆమె ప్రభుత్వంపట్ల విశ్వాసం సన్నగిల్లి పోసాగింది ఈ ఎన్నికలు ఇప్పుడు ఈ విషయాలనే రుజువు చేశాయి. ఆమె విధానాలకు, ఆమెను బలపరచిన వారికి తీవ్ర పరాజయం సంభవించింది.

ఇప్పుడు పార్లమెంటులో ఎక్కువ స్థానాలు సంపాదించుకొన్న శ్రీ డడ్లీ సేనానాయకే పక్షం, మరికొన్ని ఇతర పక్షాలు, మరికొన్ని ఇతర పక్షాలు మంత్రివర్గం ఏర్పాటు చెయ్యగలవా అయితే ఇటువంటి సుస్థిర ప్రభుత్వం ఏర్పడే ముందు అయిన అనేక విషయాలను, తమ పార్టీ విధానాలను స్పష్టం చేయవలసి వుంటుంది ముఖ్యంగా సింహళ భారతీయుల సమస్య నట్లు తమ వైఖరి, తమ పార్టీ వైఖరి ఏమిటో విశదపరచాలి శ్రీమతి సిరిమావో, భారత ప్రధాని శ్రీ శాస్త్రి కుదుర్చుకొన్న ఒప్పందం విషయంలో శ్రీ డడ్లీ ఏమి చేయదలచుకున్నారు? దాన్ని అమలు జరుపుతారా? లేక తిరిగి ఏమైనా పేచీలు పెడతారా? ఇటువంటి విషయాలు తేలియచ్చినచే అయినకు ఇతర ప్రజాస్వామ్య పక్షాల అండ లభిస్తుంది.

ఏమైనప్పటికీ ఈ ఎన్నికల మూలంగా సింహళ ప్రజలు నియంత్రిత్వ ధోరణి అనుసరించే పార్టీలతో, వాటి విధానాలతో తమకు సమ్మతం లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ధర్మంలో తమకుగల విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు. ప్రజల ఈ అభిప్రాయాన్ని సింహళంలో ఎవరు అధికారంలోకి వచ్చినా అనుసరించి పరిపాలన సాగించవలసి వుంటుంది.

—:o:—

టెలివిజన్

—:o:—

దేశం నాలుగుచెరలా 250 హైఎనర్ టెలివిజన్ ట్రాన్సిమిటర్లు నెలకొల్పాలనే ప్రణాళికను ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఈ ప్రణాళిక 20 సంవత్సరాలలో పూర్తి అవుతుందని, దీనికి దాదాపు 100 కోట్ల రూపాయలు కేటాయించవలసివుంటుందని, సమాచార ప్రచార శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధీ ఈమధ్య లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వడం చూస్తే, ఎవరికైనా ఆశ్చర్యం కలుగక మానదు.

స్వాతంత్ర్యం వచ్చి 17 సంవత్సరాలు అయింది 3 పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయ్యాయి. వ్యవసాయ విస్తరణమని, పారిశ్రామికాభివృద్ధి అని, పథకంపైన పథకం పూర్తి అవుతున్నట్లేవున్నాయి అయినా దేశంలో అందరికీ కడుపునిండా తిండి లేదు, కట్టబట్ట నిలువ నీడ లేవు కడుపు నిండితే కిదా తక్కిన వినోదాలు? పురం వుంటేనే అంతఃపురం

దేశంలో చేడియోలు వున్నారు ఎంత మంది వున్నారు? గ్రామాల్లో పట్టుమని నది మందైనా వుండరే! కడుపు కాలే కుగ్రామ వాసులకు చేడియోలు కొనుక్కునే శక్తి లేదే! టెలివిజన్ నెట్లు ఎలా కొనగలుగుతారు?

ఇంతకూ మొన్న రష్యా రోదసీ యాత్రికుడు పిశ్యాంతంలో నక్షత్రాలు కొట్టిన దృశ్యాలు టెలివిజన్‌లో కనిపించి వినిపించి అత్యంత సంపన్నమైన యూనైటెడ్, అమెరికాలలో ఎంత మంది చూడగలిగారు? అలాంటి దేశాలలోనే టెలివిజన్ సౌకర్యాలు అందరికీ అందివ్వడం, మన ప్రభుత్వం ఈలాటి ఊరింపు వాక్యాలు చెప్పడం, దేశప్రజలకు అడియాశలు కలిగించడం న్యాయమా?

మొదట పది గ్రామాలకి మంచి రోడ్డు, తపాలాఆఫీసు, పాఠశాల, అనుపత్రి, గ్రామీణుల అవసరాలకు తగిన ఇతర సౌకర్యాలు, చేడియోవంటి విజ్ఞాన వినోద సాధనాలు, ఏర్పాటైన తర్వాత టెలివిజన్ సంగతి తేలదు, 'చంద్రలోక యాత్రా స్పెషల్' సంగతికూడా చూడవచ్చు.

కనుక ప్రభుత్వం, మంత్రులు ఏహో ఊహా సభకాలలో సంచరిస్తూ ప్రజలకు ఇలాటి ఆకాశహర్మ్యాలు, గంధర్వ నగరాలు, ఎండమావులు చూపక, మిడిమేళపు మాటలు చెప్పక నిద్యోగుల దాయకాలైన పనులను గురించి ఆలోచించడం, అలాంటి పనులు చేపట్టడం భావ్యం.

విమాన రక్షణకై నెహ్రూ లేఖ

యదార్థమని రాజ్యసభలో శ్రీ దహ్యాభాయ్‌పటేల్ వాదం

న్యూఢిల్లీ, మార్చి 22—చైనా దురాక్రమణ సమయంలో అమెరికా విమాన రక్షణను కోరుతూ స్వర్గీయ ప్రధాని నెహ్రూ, స్వర్గీయ కెనెడీకి లేఖ వ్రాసిన విషయం యదార్థమని, తమ విమాన బలం తరలింపుకు శ్రీ కెనెడీ పుత్తరువులను కూడా జారీ చేశారని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ దహ్యాభాయ్ పటేల్ నేడు రాజ్యసభలో వాదించారు.

చైనా భారత భూభాగంపై దురాక్రమణ జరిపినప్పుడు స్వర్గీయ ప్రధాని నెహ్రూ కోరికపై అమెరికా విమాన వాహక నౌక ఒకటి బంగాళాఖాతంలోనికి వచ్చినదన్న కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సుధీర్ ఘోష్ ప్రకటనపై రాజ్యసభలో నేడు కూడా చర్చ కొనసాగింది.

శ్రీ దహ్యాభాయ్ పటేల్ మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు కెనెడీకి, శ్రీ నెహ్రూ విమానరక్షణను కోరుతూ లేఖ వ్రాసిన విషయాన్ని ప్రభుత్వం తిరస్కరించడమో లేక ధ్రువపరచడమో చేయాలని కోరారు.

ఈ లేఖను గురించి తాను విన్న పేర్కొన్న సంగతి యదార్థమని, విశ్వసనీయంగా తనకు ఆ సమాచారం అందినదని, దానిని ధ్రువీకరించగల స్థితిలో కూడా తాను వున్నానని ఆయన అన్నారు.

సభ్యుడు కూర్చోవాలని ఉప సభాధ్యక్షులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, మరి పెక్కుమంది సభ్యులు అంతరాయాలు కలిగించినప్పటికి, శ్రీ పటేల్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, శ్రీ నెహ్రూ శ్రీ కెనెడీకి వ్రాసిన లేఖను భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ అమెరికా అధ్యక్షునికి అందజేశారని, దానిపై విమాన బలాన్ని తరలిస్తూ శ్రీ కెనెడీ ఉత్తరువు చేశారని చెప్పారు.

దానిపై విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మాట్లాడుతూ, సభ్యులు ఏదో చెప్పినదానిని ప్రభుత్వం ధ్రువీకరించాలని లేదా తిరస్కరించాలని కోరడం వింతగా వున్నదని, తమ ప్రభుత్వం అలాంటి పని చేయుచోదని అన్నారు. శ్రీ పటేల్ దీని ప్రాతిపదికగా తన వాదాన్ని రూపొందించుకొన్నారో దానినిఅంతటిని ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి నిన్ననే ఖండించారని ఆయన చెప్పారు.

ఆర్థికమంత్రి హితవు

న్యూఢిల్లీ, మార్చి22: చైనా దురాక్రమణ సందర్భంలో విమాన వాహక నౌక కావాలని శ్రీ నెహ్రూ అమెరికాను అభ్యర్థించటం జరగనేలేదని, అట్లా భారత్ గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించే పనులు శ్రీ నెహ్రూ వంటివారు చేస్తారనటం అవాస్తవికం అని, ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు లోక్ సభలో బడ్జెట్ చర్చపై సమాధానమిస్తూ చెప్పారు.

"ఆ క్షణం సమయంలో నేను ఆయన వెంటనే ఉన్నాను. కనుక ఏం జరిగిందో నాకు తప్పక తెలుస్తుంది. మన రక్షణ కోసం ఇతరుల రక్తం చిందాలనుకోవటం సిగ్గు చేటు. భారత్‌కు సాయపడటానికి శ్రీ కెన్నెడీ పూర్తిగా సుముఖత్వం చూపించారు. బదే ఆయన ఇతర దేశాల సహాయం కూడా భారత్‌కు లభించాలనే కోరారు. భారత్ గౌరవ ప్రతిష్ఠలకు కళంకం ఆపాదించే ఇటువంటి ప్రచారాలకు ఎవరూ దిగరాదు" అన్నారాయన.

చైనా - రష్యా చీలికలు

కొత్తదశకు చేరుకొన్నట్లు

పెకింగ్ ప్రకటన

పెకింగ్, మార్చి 22: ఇటీవల మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు మహాసభను చైనా నేడు ఖండిస్తూ, చైనా— సోవియట్ చీలికలు కొత్త దశను చేరుకున్నవని పేర్కొన్నది.

క్రుశ్చేవ్ వదిలి పెట్టి వెళ్లిన ఉరితాడులో తండూర్తు వందని సోవియట్ కొత్త నాయకులకు చైనా హెచ్చరించింది.

ఈ హెచ్చరికతో కూడిన సుదీర్ఘమైన వ్యాసాన్ని పీపుల్స్ డెయిలీ, రెడ్‌ఫ్లాగ్ పత్రికలు తమ రేపటి సంచికలో ప్రచురించాయి.

సోవియట్ నాయకులు తమ తప్పిదాలను బాహాటంగా అంగీకరించి కమ్యూనిస్టు ఉద్యమంలోని చీలికలు తొలగి పోవడానికి తగు చర్యలను తీసుకోవాలని వ్యాసంలో సూచించడం జరిగింది.

మాస్కో కమ్యూనిస్టు మహాసభ, అంతర్జాతీయ ఉద్యమంలో చీలికలు తీసుకొని రావడానికి ఉద్దేశించినదేనని పీపుల్స్ డెయిలీ పేర్కొన్నది.

శ్రీ క్రుశ్చేవ్‌ను తొలగించే విషయంలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కొత్త నాయకులు సైన్ బోర్డులు మార్చారని, కాగా క్రుశ్చేవిజాన్ని అభివర్ణించ దేయడానికి మరింత టక్కరి పద్ధతులను అవలంబించారని పత్రిక ఆరోపించింది.

చైనా రక్షణ తీరు



సింహావలోకనం:

ఒరిస్సా మంత్రుల వ్యవహారంపై

కాంగ్రెస్ పార్టీలో ఏకీభావం

శ్రీ ఇంద్రమల్ హోత్ర

పార్లమెంటులో కాంగ్రెస్‌పార్టీదే పైచేయిగనుక, అంతగా కంపుగొట్టిన ఒరిస్సా వ్యవహారంపై నిష్పాక్షపాతమైన తీర్మానం ఫలితం గురించి ఎవ్వరికీ సందేహమే అక్కరలేదు. కాని, ఓటింగు తీరుబట్టి ప్రభుత్వానికి లోగడ అనుకున్నంతగా సమ్మతమేనా కలుగకపోవడమే గమనించవలసిన సంగతి.

దీనికి రెండు కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది ఒరిస్సా వ్యవహారం విషయంలో కాంగ్రెస్‌పార్టీలో రకరకాల ఏమీ ఉన్నా ఓటింగు సంగతి వచ్చేసరికి పార్టీ ప్రభుత్వానికి అండగా నిలబడింది. లిరేస్‌మిశ్రా, ఒడిశా పట్నాయక్‌లపై ఆరోపణలను నిరాధారం చేసే తీరుకు అసంతృప్తి పడిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో నోరు తెరవలేదు. లాబీవర్గాలలో తమ అభిప్రాయాలు తెలుపుకున్నమాట వాస్తవమే, ఉదాహరణకు: శ్రీ ఎం. సి. చాగ్లా (ప్రభుత్వాన్ని సమర్థించడాన్ని వెక్కిరిస్తూ) పి. యస్. సి. నారాయణుడు శ్రీ గంగాశరణ్‌శర్మ సెంట్రల్ హాల్లులో వాడిన ఉరుదూ గజల్‌లను ప్రశంసించిన వాళ్లూలూసల్కిన పలువురు పార్లమెంటు సభ్యులు, మంత్రులుకూడా, వోటింగువస్తే సరికి ప్రభుత్వాన్ని పూర్తిగా సమర్థించలరు.

దీనినిబట్టిచూస్తే, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే, విశ్వాసరాహిత్య తీర్మానాన్ని కోరినట్టు భావించవలసి వస్తున్నది. ఒరిస్సా వ్యవహారంపై కేవలం చర్చతోనే ప్రయోజనాలు సంతృప్తిపడేవి. కాని, ఈ చర్చ ఆర్థిక వ్యవహారాల బిల్లులన్నీ పూర్తయిన తర్వాతనే జరుగవలసి ఉంటుందని ప్రభుత్వం ఆలాయించింది. అంటే, ఏప్రిల్ ఆఖరువరకు ఈ చర్చకు అవకాశం ఉండేదికాదు. కనుక ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. పార్లమెంటు నియమావళి ప్రకారం అభిశంసన తీర్మానంపై చర్చకు అన్ని వ్యవహారాలకన్నా అగ్రస్థానం ఇవ్వాలి. కాని, ప్రభుత్వం ఇదంతా మంచికేనని భావించినట్టు ఉంది. ప్రభుత్వంపై విశ్వాసానికే నొప్పివచ్చిన పరిస్థితిలో కాంగ్రెస్ వారు ఏ వైఖరి అనుసరించేదికూడా ప్రభుత్వానికి తెలియదు.

విశ్వాసరాహిత్య తీర్మానంవల్ల హానికలుగక పోవడానికి రెండుకారణమేమిటంటే ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి గంభీరోపన్యాసం సభ్యులనుసమాధానపెట్టడం. విషయంలోనూ ఆవినీతి ఉండరాదనేది ప్రధాని పూర్తయిపూర్తకంగా వాంఛిస్తున్నట్టు ఆయన ప్రసంగం వల్ల స్పష్టమైంది. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదిక, కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్‌నివేదికరాగానే ఒరిస్సాపై మరల చర్యతీసుకోడానికి అవకాశం ఉందని చెప్పడం న్యాయవిచారణ లేదనే అభిప్రాయాన్ని అగ్గించివేసింది.

ఒరిస్సా సమస్యపై ప్రధాని ప్రసంగాన్ని వింటున్నప్పుడు, హిందీలో ఇంత ధారాళంగా ఎదుటివారికి నచ్చజెప్పేరీతిగా, స్వాంతంత్ర్యంగా ప్రసంగించే ప్రధాని, అప్పుడప్పుడు ఇంగ్లీషులో చప్పుడవని ప్రసంగాలు చేయడం ఎందుకని అనిపించింది.

ప్రధాని శాస్త్రి ప్రసంగాలకంటె చాలా ముఖ్యమైనవి విశ్వాస రాహిత్య తీర్మానంవల్ల ఏర్పడిన విస్తృత సమస్యలు. ఇకపోద ఉన్నత పదవులలో వారు అధికారికి పెల్పడితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది ఈ సమస్యలలో అగ్రస్థానం వహిస్తుంది. ఈ విషయమై ప్రధానిగాని, ప్రభుత్వ ప్రతిపక్షులయిన శ్రీ చాగ్లాగాని, శ్రీ అశోక్‌సేన్‌గాని ఎక్కువగా ఏమీ చెప్పలేదు. విశ్వాసరాహిత్య తీర్మానంపై లోక్‌సభలో చర్చ ప్రారంభం కాకముందే, కేంద్ర అగ్రనాయకులు ఒరిస్సా వ్యవహారంపై అవలంబించిన కార్యక్రమాన్ని ఇకముందు మరల అవలంబించడంపై ఘనరారోపణ చేయడం ఆరంభించారు. కనుకనే విశ్వాస రాహిత్య తీర్మానంపై చర్చ జరిగిన తర్వాత మిత్రా—పట్నాయక్ ముఠానేరం పరిశీలనకు నియమించిన సంఘంలో సభ్యుడుగా పాల్గొనే మంత్రి కనిపించలేదు.

కనుక ఇకమీద అధికారంలో ఉన్న రాజకీయ జ్వలపై చేసినవలసిన మొదలయిన ఆరోపణలు సరాసరి కాపుగనుక తీవ్రంగా భావించనక్కర లేదని, ప్రధాని భావిస్తేతప్ప వ్యాయవిచారణలు వెళ్లడం తప్పదని చెప్పవచ్చు. ఒరిస్సా వ్యవహారాలపై కేంద్ర దర్యాప్తు సంఘం నివేదికను మంత్రుల సంఘంకాక, న్యాయాధికారులున్న కమిషన్ పరిశీలించి కొట్టి పారవేసి ఉంటే, పార్లమెంటుగాని, ప్రజలుగాని ఇంతగా నిరసన తెలిపివుండరని ఇప్పుడు మామూలు కాంగ్రెస్ సభ్యుడుగూడ గ్రహించాడు.

ప్రభుత్వం అన్ని విషయాలలోను ఈ విధంగానే ప్రవర్తిస్తుందా? తనకు అనుకూలమయిన విషయంలో మాత్రమేనా?—అనే సమస్యపై స్పష్టంగా ఏమీ చెప్పలేము.

కేవలం అనుమానంతో ఎవరినీ విమర్శించరాదని శ్రీ అశోక్ సేన్ లార్డ్ డెన్నింగు మాటలను, జస్టిస్ ఎస్. ఆర్. దాస్ మాటలను ఉదహరించి మహాసమన్యాయంగా చూపారు. శ్రీ సేన్‌ను పలువురు సమర్థించారు. కాని, తీరంలా సమస్త కమ్యూనిస్టుల విషయంలో ఈ సూత్రాన్ని వర్తింపజేయడానికి నిరాకరించారు. ఇది ఎలా ఉందంటే, ఒకరి రొట్టె తినేసి, తర్వాత అది తగలేయడం లాగవుంది. కేంద్ర దర్యాప్తు సంఘం నివేదిక అధ్యాస్పదంగా ఉందని, అసంపూర్ణంగా ఉందని పరిశీలించారు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు మాట్లాడటమేగాక. రేపటి ఎన్నికల ఫలితాలు ఎలావున్నా వామపక్ష కమ్యూనిస్టులను విమర్శించడానికి, వారిపై ఆరోపణలు చేయడానికి, యూనియన్ హోంశాఖామంత్రి ప్రకటన ఒక్కటి చాలు సన్నద్ధంకావడానికి.

లోకసభ చర్చవల్ల ఉద్భవించిన మరొక సమస్య ప్రభుత్వం పత్రాల రహస్యం కాపాడడం గురించి దీనిపై ఆలోచన అవసరం. దీనిని శ్రీ చాగ్లా పదే పదే నొక్కి చెప్పారు. కేంద్ర దర్యాప్తు సంఘం రహస్య నివేదికను ఎవరికో చెప్పవ మనిషిని శ్రీ కామత్ పోలీసులు అప్పగించకపోవడం శ్రీ మిత్రా, శ్రీ పట్నాయక్‌లు చేసిన వేరొన్నా ఘోరమని శ్రీ చాగ్లా ఒకదానితో భావించినట్టు తోచింది. చర్యపీయయినా ఇద్దరు ఒరిస్సా నాయకులు ఉన్నత పదవుల నిర్వహణకు తగరని శ్రీ చాగ్లా ధైర్యంగా చెప్పడం ఎంతో ప్రశంసించదగింది. కాని, ఇది ముందా వ్యవహారం విచారణలో శ్రీ చాగ్లా నిరూపించిన ఉన్నత న్యాయశాస్త్ర విధానాన్ని ఇప్పుడు అనుసరించలేదని బయలుదేరిన గుసగుసలను ఆపలేకపోయింది. ఇలా ధైర్యంగా అనడం వల్ల ఆయన మరొకవిపత్తును తలపై పెట్టుకున్నట్టయింది. పట్నాయక్ అనుయాయులయిన ఒరిస్సాకాంగ్రెస్ పార్లమెంటుసభ్యులు పార్టీ నుంచి శ్రీ సత్యనారాయణసిన్హా ఇంటికి వెళ్లి శ్రీ చాగ్లా ఒరిస్సా కాంగ్రెస్ గౌరవ ప్రతిష్ఠలను భగ్నం చేశాడని మొరపెట్టుకున్నారు.

ఇక అసలు విషయానికి వద్దాము. ప్రభుత్వాధికార పత్రాల రహస్యాలు తెలిసినవారు తమ చుట్టుపట్లవారికి వాటిని అమ్మజూపరాదు. కాని, శాసనసభలో అసమ్యమైన ప్రశ్న పరంపరను రాకుండా జేయడానికి ప్రభుత్వ కార్యాలయంలో కనబడిన కాగితాలన్నిటిని 'కాన్ఫిడెన్షియల్' (రహస్యం) అని గుర్తు పెట్టడమూ లేకపోలేదు. కాని, పార్లమెంటూ, పత్రికలు జాతిహితత, సత్యదృష్టి సత్యత దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పత్రాలను ప్రజలకు తెలుపడంలో జాగ్రత్త వహించాలి.

నిన్న విశ్వాసరాహిత్య తీర్మానాల చర్చల ఫలితాలూ హానికరమైనవి కాదుగాని, కొన్నిటిలా ఉండవత్సదు. కాని ఈ చర్చలు ఇరువక్షాలవారు కేకలువేయడం బూతులు మాట్లాడడంగా ఇటీవల పరిణమించాయి. ఈ వైఖరిని పార్లమెంటు గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలుగని రీతిగా అరికట్టడం అవసరం. సభానాయకుడు శ్రీ శాస్త్రి గనుక, ఆయనే ఈ పనికి పూనుకోవాలి. ప్రతిపక్ష నాయకులు ఆయనతో సహకరించడం అవసరమని. ఈ విశ్వాసరాహిత్య తీర్మానాలపై చర్చ శ్రీ శాస్త్రి చొరవ తీసుకొనే శక్తిని పెర్చించేదిగాని తగ్గించివేయడం విపరీతమైన సంగతి. ఈ చర్చవల్ల ఏదోముతా—సిండికేటు—ఉన్నదున్న విదంతులుకూడా భగ్నమయాయి. ఈ చర్చవల్ల కలిగిన మరొక ఫలితం వెనుక బెంపిల్ యువకులు—శ్రీయుతులు ఆర్. ఆర్. మొరార్జీ, కె. సి. పంత్, రవీంద్ర వర్మ వంటివారు ప్రభుత్వం పక్షాన ముందు కన్న బలంగాను, సమర్థంగాను మాట్లాడడం సమర్థతా కాదనని పార్టీలో ప్రవేశపెట్టడం.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

భగత్ సింగ్ స్మారక చిహ్నం

రెండు లక్షల ఖర్చుతో

పంజాబులో నిర్మాణం

ఫిరోజ్‌పూరు, మార్చి 24: లాహోరు కుట్రకేసు యోధులైన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల స్మారకంగా నక్కెళ్లిన నది ఒడ్డున 2 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబోయే స్మారక చిహ్నానికి రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న శంకుస్థాపన చేశారు. ఈ ఉత్సవానికి యాభైవేలకు పైగా ప్రజలు హాజరయినారు.

* * దినఫలం * *

25-3-1965 గురువారం
[శక సం 1887 చైత్రమాసం 4]

మేషం:
(అశ్వి, భర, కృ 1 పా)
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా సాగిపోతాయి. వ్యాపారంలో ఇదివరకు ఆగిపోయిన పనులను పూర్తి చేయగలరు. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. అలంకార వస్తువులు కొంటారు. అశ్వినీ నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండకపోవచ్చును.

వృషభం:
(కృ 2, 3, 4 పా, రోహి, మృ 1, 2 పా)
వ్యాపారంలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. రాజకీయ వ్యవహారాలలో ప్రతి పక్షాలదే పైచేయి కావడంవలన తాత్కాలికంగా మీ కార్యక్రమాలను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రోహిణి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం:
(మృ 3, 4పా, ఆర్ద్ర, పున 1,2,3 పా)
ప్రయత్నించిన ప్రతి పనీ నెరవేరి పోతున్నట్లే కన్పిస్తుంది కాని ఏ వ్యవహారాన్నీ పూర్తిగా నెరవేరేవరకు నమ్మడానికి అవకాశం లేదు. ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉన్నా రాబడిలో డబ్బు మీద ఆధారపడి నూతన వ్యవహారాలకు పూనుకోవడం తగదు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉంటుంది.

కర్కాటకం:
(పున 4 పా పుష్య, ఆశ్లే)
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉంటాయి కాని, కార్యసాధనకోసం మీకు అంతగా ఇష్టం కాని వ్యక్తులతో సన్నిహితంగా ప్రవర్తించవలసిన పరిస్థితి ఏర్పడడం వలన, ఈ దినం సంతృప్తి కరంగా ఉండదు. ప్రయాణాలు ఫలించక పోవచ్చును. పుష్య మీ నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

సింహం:
(మఘ, పుబ్బ, ఉత్త 1 పా)
అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. మఘా నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం

కన్య:
(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)
వ్యాపారంలో మీ కార్యక్రమాలు మీరు అనుకొన్నట్లుగా జరగక పోవచ్చును. కాని వ్యతిరేకత ఏమీ ఉండదు. వృత్తిలో కొత్తవారి పోటీని ఎదుర్కోవలసి వస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. హస్త నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం

తుల:
(చిత్త 3, 4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా)
వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ఇదివరకు ఏర్పడిన అవరోధాలు తొలగి పోతాయి. వృత్తిలో ముందుముందు లాభించగల వ్యవహారాల విషయంలో అభివృద్ధిని సాధించ గలరు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. విశాఖా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం అనుకూలంగా ఉంటుంది.

వృశ్చికం:
(విశా 4 పా, అనూ, జ్యే)
భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల కంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు మాత్రం, ఇంకా చక్కబడగల సూచనలు లేవు. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు ఉదయం చాలా అనుకూలంగా ఉంటుంది.

ధనుస్సు:
(మూల, పూషా, ఉషా 1 పా)
మీ స్వంత పనుల మాట ఎలా ఉన్నా, ఇతరుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు నిరాటంకంగా నెరవేరుతాయి. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. శుభకార్యాల మూలంగా ధనవ్యయం జరుగుతుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. మూలా నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం:
(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని, 1, 2 పా)
ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుంది అని ఆశించడానికి అవకాశం లేదు. వ్యాపారంలో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. స్వల్ప అనారోగ్య సూచనలు ఉన్నాయి. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే ఉదయం జాగ్రత్తగా ఉండడం అవసరం.

కుంభం:
(ధని, శత, పూభా 1, 2, 3 పా)
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మరుకుగా సాగుతాయి. దీర్ఘకాలానికి ఫలితాన్ని ఇచ్చే భారీ వ్యవహారాల్లో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. అన్ని వ్యవహారాల్లోను ధైర్యంగా వ్యవహరించడం అవసరం. శతభిషా నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

మీనం:
(పూ భా 4 పా, ఉత్త, రేవ)
వ్యాపారంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. మీరు కొన్ని సందేహాలకు గురి కావడంవలన వృత్తిలో మీరు పొందవలసిన ప్రయోజనాన్ని పొందలేక పోవచ్చును. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తి కరంగా నెరవేరతాయి. రేవతీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే ఉదయం బాగా ఉంటుంది.

—మహేష్.

లేఖలు

త్రివిధ సౌకర్యముల పథకము

ఆర్యా,

ఎన్నో సంవత్సరములుగా ఉపాధ్యాయులు కోరుతూ వచ్చిన త్రివిధ సౌకర్యాల స్కీమును ప్రభుత్వమువారు 1—4—61 నుండి అమలు జరిపేందుకు ఉత్తర్వు ఇచ్చినందుకు ధన్యవాదములు. 31-10-61 తేదీన వెలువడిన జి. ఓ. మేరకు త్రివిధ సౌకర్యాల స్కీము పేరుకేగాని, వాస్తవానికి త్రివిధ సౌకర్యాల స్కీముగా లే

వియత్నాంయుద్ధంలో రాకెట్ల వినియోగం

అమెరికాకు రష్యా ప్రధాని హెచ్చరిక

మాస్కో, మార్చి 24

వియత్నాం, యుద్ధంలో అమెరికా జోక్యాన్ని సోవియట్ ప్రధాని కోసిగిన్ నిన్న తీవ్రంగా విమర్శిస్తూ యుద్ధంలో రాకెట్లు వినియోగింపబడవచ్చునని హెచ్చరించారు.

సామ్రాజ్యవాదుల దురాక్రమణకు వ్యతిరేకంగా వియత్నాం ప్రజలకు రష్యా తోడ్పడుతుందని, ఎటువంటి కవ్వింపుచర్య అయినా విఫలం కాక తప్పదని ఆయన చెప్పారు.

"సోవియట్ యూనియన్‌కు అధునాతన సైనిక సంపత్తి, మున్నెన్నడూ కని విని ఎరుగనటువంటి గొప్ప శక్తివంతమైన ఆయుధాలు వున్నాయి. అయితే ఈ ఆయుధాలను ఉపయోగించకుండా నివారించాలన్నదే మన లక్ష్యం" అని సోవియట్ ప్రధాని ప్రకటించారు.

శాంతియుత ప్రయోజనాలకే సోవియట్ రాకెట్లు వినియోగింపబడాలన్న అభిమతాన్ని ఆయన వ్యక్తంచేశారు.

హనోయ్ రాడార్ స్థావరం విధ్వంసం

సైగాన్, మార్చి 24 :

దక్షిణ వియత్నాం ఫైటర్-బాంబర్ విమానాలు నిన్న ఉత్తర వియత్నాంలోని సైనిక స్థావరాలపై బాంబుల వర్షం కురిపించి కమ్యూనిస్టు రాడార్ కేంద్రాన్ని విధ్వంసం చేసినవేనని

గత అయిదు రోజులలోను ఉత్తర వియత్నాం స్థావరాలపై దక్షిణ వియత్నాం విమానాలు దాడిచేయడం ఇది నాల్గవసారి.

బ్రిటిష్ విదేశాంగమంత్రి ప్రకటన

వాషింగ్టన్, మార్చి 24 : బ్రిటిష్ విదేశాంగమంత్రి మైకేల్ స్టీవర్ట్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, అమెరికాచే సస్పెండు చేయబడిన బాష్పవాయువు దక్షిణ వియత్నాంచే ఉపయోగింపబడడంవల్ల బ్రిటన్, ఇతర దేశాల ఆందోళనను తాను అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్‌కు తెలియజేశానని చెప్పారు.

ఇక్కడ నేషనల్ ప్రెస్ క్లబ్ సమావేశంలో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

చైనా నిరసన

పెకింగ్, మార్చి 24 : దక్షిణ వియత్నాం యుద్ధంలో "విషవాయువు" ఉపయోగించబడడం అమెరికా దురాక్రమణ దారుణ చేస్తున్న తీవ్ర నేరమని చైనా నిన్న ఖండించింది.

తాను "విషవాయువు" వినియోగానికి అనుమతించినట్టు అమెరికా ప్రభుత్వం ఒప్పుకొనడాన్ని ప్రపంచదేశాలన్నీ గర్హించినవని అధికార నవజైనా వార్తాసంస్థ తెలియజేసింది.

దక్షిణ వియత్నాంలో యుద్ధంలో విషవాయువును ప్రయోగించినట్టు జాన్సన్ ప్రభుత్వం అంగీకరించినదని పశ్చిమ దేశాల పత్రికలలో వచ్చిన వార్తలను ఈ వార్తా సంస్థ ఉదహరించింది.

అయితే దీనిలో అమెరికా జోక్యం లేదని, అమెరికా రక్షణశాఖ ప్రకటించడంద్వారా తమ తప్పును కప్పిపుచ్చడానికి యత్నిస్తున్నదని పేర్కొన్నది.

ఎం పి ల ఆందోళన

లండన్, మార్చి 24 : బ్రిటిష్ పార్లమెంటులోని లేబర్ సభ్యులు 14 మంది నిన్న ఇక్కడ అమెరికా రాయబార కార్యాలయానికి వెళ్లి వియత్నాంలో పరిస్థితిపై తమ ఆందోళన వ్యక్తంచేశారు.

అమెరికా రాజకీయ దవుత్యోద్యోగి విలియం బ్రూచెర్, వియత్నాం వ్యవహారాల నిపుణుడు బార్మర్స్ వుడ్‌లతో వీరు గంటసేపు చర్చించారు.

ఆనీ జాతీయం కాయాలనరాదు

(2 వ పేజీ తరువాయి)

ణం అని అనవచ్చు. పెద్ద వ్యవస్థలు వెలిస్తే సేగాని కోటా పెద్దరాదనవచ్చు.

'ఇక స్వర్ణకారులకు రు. 60 లక్షలు కేటాయించి, బూట్‌పాలిష్‌తోసహా 41 పరిశ్రమలు నెలకొల్పుతున్నా మన్నారు. 1500 మందికి పని కల్పిస్తా మన్నారు. ఇందుకు రెండేళ్ల సమయంపట్టు. శిక్షణిచ్చి తరికరాలు చేయగల ఒక స్వర్ణకారుడు విజయవాడలో పారికథలు చెప్పే ఖాలు కాలక్షేపం చేస్తున్నాడు.

చీరాలలో దుకాణ దుంత్రపరికరాలు చేసే యువకులకు ప్రోత్సాహం ఇవ్వాలి."

శ్రీ పదాల వ్యాసుబుంటిరావు (క) : చేనేత పరిశ్రమ నేటి ఘటలో సమస్యలతో సతమతమౌతోంది. నూలు ధరలు బాగా పెరిగాయి. పెరిగిన ధర ప్రభుత్వపరంగా ప్రకటించుకుంటూ పోతోందిగాని ధరలను అగ్గువ దుష్పం చేయడంలేదు. నెలకు రు. 40 సంపాదించే వారు ఇప్పుడు నిర్మల్ చాలీలో నెలకు రు. 14 ఇవ్వవలసి వస్తున్నది. నేప్చే నూలు పూర్తిగా లభ్యమయేలా, ఇప్పు కట్టించుకునేందుకు అప్పు ఇచ్చి, వస్త్రాలు ఇస్తే క్రమంగా అప్పుతీర్చుకుంటారు. పరిపురంలో చేనురిశ్రమ వృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలి.

తర్వాత శాసనసభ సమావేశం మరునాటి ఉదయానికి వాయిదా పడింది.

స్వదేశీయ హార్ట్‌లైన్ మెడిసిన్ పరీక్ష

కాకినాడ వైద్యకళాశాలలో జరుగుతున్నట్లు మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 24: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శాస్త్రజ్ఞుడు స్వర్గీయ డా. జె. బి. ఎస్. హాల్డేన్ మెడిసిన్ ఇప్పుడు చక్కనిస్థితిలో ఉన్నదనీ, ప్రస్తుతం ఆ మెడిసిన్ కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాలలో పరీక్షింపబడుతోందనీ నేడు శాసన సభలో ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ తెలియజేశారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెబుతూ ఆరోగ్యశాఖ మంత్రి స్వర్గీయ హాల్డేన్ కోరికపై ఆయన మృత దేహాన్ని కాకినాడ వైద్య కళాశాల అధికారులకు అందజేయటం జరిగిందని అన్నారు. "నేను స్వయంగా ఆ మృత దేహాన్ని చూశాను. దానిని అధికారులు జాగ్రత్తగాకాపాడుతున్నారు. ఆయన కాలేయానికి కాన్సర్ వ్యాధి సోకిన సూచనలు కనబడినవి" అని శ్రీ శివరామ ప్రసాద్ ప్రకటించారు.

—:o:—

'సోవియట్ వీరులు'

వ్యోమ విహారులకు రష్యన్ ప్రభుత్వం బిరుదు

మాస్కో, మార్చి 24: రోదసీ యాత్రికులు బెలియేవ్, లియోనోవ్‌లకు సోవియట్ ప్రజలు నిన్న ఘన స్వాగతం ఇచ్చారు. వీరిద్దరికి "సోవియట్ యూనియన్ వీరులని" బిరుదు ఇవ్వబడింది.

నిన్న రెడ్‌స్క్వేర్ వద్ద జరిగిన ఉత్సవంలో శ్రీ బ్రెజ్నెవ్ వారికి ఈ బిరుదులు ఇచ్చినట్లు ప్రకటించారు.

సోవియట్ రాజధాని మాస్కోలో ఈ ఇరువురు వీరుల విగ్రహాలు ప్రతిష్ఠించబడగలవని శ్రీ బ్రెజ్నెవ్ తెలియజేశారు.

గోగణాల అభివృద్ధికి చట్టబద్ధమైన సంస్థ

ఏర్పాటు చేయాలని అఖిలభారత గోసంవర్ధన్ సమ్మేళనం సూచన

హైదరాబాద్, మార్చి 23 : గోగణాల వివృద్ధి కార్యక్రమం అమలు జేసేందుకు భారీ గ్రామోద్యోగి మండలి, ఆర్థిక సహాయ సంస్థలవలె, తగు అధికారాలు, ఆర్థిక స్థితిగల చట్టబద్ధమైన సంస్థలను, కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఏర్పాటు చేయాలని సూచిస్తూ అఖిల భారత గోసంవర్ధన్ సమ్మేళనం సూచించింది.

మూడు రోజులపాటు జరిగిన అఖిల భారత గోసంవర్ధన్ సమ్మేళన నేటి సాయంత్రం ఇక్కడ ముగిసింది. చట్టబద్ధమైన సంస్థ ద్వారా మాత్రమే గోసేవను సమీకరించేందుకు వీలు పడగలదని ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ సమ్మేళనానికి 21వ తేదీన ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు.

ఆచార్య వినోబాభావే ఈ సమ్మేళనానికి ఒక సందేశం పంపుతూ గోసంరక్షణ సైనికదేశం, దాని సంస్కృతి మన గలదని పేర్కొన్నారు.

గోవధ చట్టరీత్యా ఇంకా నిషేధించని రాష్ట్రాలు ఎట్టి జాప్యం లేకుండా అందుకు పూనుకోవాలని మరో తీర్మానం చేశారు.

వ్యవసాయ రంగంలో పశువులు, సాలీనా 40 వేల మిలియన్ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తికి, సమానమయిన విధంగా, లాగుడు పని - చేస్తున్నాయని, వంటచెరుకు విషయం 485 కోట్ల రూపాయల విలువగల డీజిల్ ఆయిల్‌కు సమానమయినపని చేస్తున్నాయని పేర్కొన్నారు. సాలీనా సింద్రీ కర్మాగారంలో లభించే ఎరువు కంటె లెమ్మిది రెట్లు అధికంగా గోమయం లభిస్తున్నదని పేర్కొన్నారు.

గోగణాల అభివృద్ధికి కృషి చేసే కార్యకర్తలను, నిపుణులను, ఉద్యోగులను ఒకే వేదికమీదకు తీసుకొని రావడానికి గోసంవర్ధన్ కేంద్ర మండలి చేస్తున్న కృషిని సమ్మేళనవారు సమర్థించారు. ఈ కార్యక్రమం జయ ప్రదమయ్యేందుకు, సాంఘిక కార్యకర్తలు, నిపుణులు, ఉద్యోగులు, మధ్య సహకారం అవసరమని అభిప్రాయం వ్యక్తపరిచారు.

గోవుల అభివృద్ధికి ప్యాకేజి కార్యక్రమాన్ని అమలు చేయాలని, పశుగ్రాస యంత్రాలుగా వెల కొల్పాలని, నిరుపయోగం ఉన్న ఆవులకు గర్భధారణ శక్తిని తొలగించాలని, పశుగణాభివృద్ధితో పాటు పాడిపరిశ్రమ అభివృద్ధి చేయాలని, పాలకు ఒకే విధమైన పాలధర విధానం రూపొందించాలని సూచించారు.

తగినంత విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో వైఫల్యం

ప్రభుత్వ విధానాలలో దూరదృష్టి లోపించినట్లు శాసనసభలో ప్రతిపక్ష సభ్యుని విమర్శ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి24

ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయం పరిశ్రమలఅభివృద్ధికి అవసరమైన విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయినదని శాసనసభలో నేడు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సల్లమలగిరి ప్రసాదరావు విమర్శించారు.

పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి ప్రతిపాదించిన నీటి పారుదల, విద్యుచ్ఛక్తి తదితర సబ్జెక్టులపై శ్రీ గిరిప్రసాదరావు చర్చను ప్రారంభిస్తూ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడంలో అందుకు పథకం రూపొందించడంలోను ప్రభుత్వానికి దూరదృష్టి లోపించిన దని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుదుత్పాదనకు గల వనరులను ప్రభుత్వం వినియోగించుకోలేదని విమర్శించారు.

శ్రీ గిరిప్రసాదరావు తన ప్రసంగంలో ఇలా వివరించారు: "రాష్ట్రంలో మూడు వేల మెగావాట్ల జలవిద్యుదుత్పాదన చేసేందుకు కావలసిన సహజ నీటివనరులు ఉన్నాయి. ఉర్మిల్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసేందుకు రాష్ట్రంలో 400 కోట్ల టన్నుల మేరకు బొగ్గు లభిస్తుంది. ఈ వనరులలో అయిదు శాతాన్ని మాత్రమే ప్రభుత్వం విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్నది. బహుశా ప్రభుత్వ ఉదాసీన వైఖరే ఇందుకు కారణం కావచ్చు. ఆహార ధాన్యాలకు సంబంధించినంత వరకు రాష్ట్రంలో మిగులు పరిస్థితి ఉన్నదని ప్రభుత్వం చెబుతుంటే ఈ ఉదాసీనతకు బహుశా కారణం కావచ్చు. విద్యుచ్ఛక్తి సమృద్ధిగా లేనట్లయితే వ్యవసాయం గాని, పరిశ్రమలు గాని సంతృప్తికరంగా పురోభివృద్ధి చెందవని హెచ్చరించారు.

"విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో అఖిలభారత సరాసరి ఉత్పత్తికి, రాష్ట్ర సరాసరి ఉత్పత్తికి, మధ్య పెద్ద అగాధం ఉండడం విచారకరం.

"1959 నుంచి 1964 వరకు రాష్ట్రంలో దాదాపు విద్యుచ్ఛక్తి అదనంగా ఉత్పత్తి జరగలేదు. తృతీయ ప్రణాళికా లక్ష్యం చాల వెనుకబడింది. చతుర్థ ప్రణాళికాంతానికి రాష్ట్రానికి రెండువేల మెగావాట్ల మేరకు విద్యుచ్ఛక్తి అవసరం ఉంటుందని అంచనా. ప్రభుత్వ ప్రస్తుత వైఖరి దృష్ట్యా, ఈ లక్ష్యాన్ని ఏ మేరకైనా చేరగలదా అని సంశయంగా ఉంది.

రు 2700 ల నోట్లు, గుడ్డలు దొంగతనం

ముద్దాయిలకు 6 నెలల కఠినశిక్ష

విజయవాడ, మార్చి 24 : 2000 రూపాయల ఖరీదు చేసే దొంగ సొమ్ము ఉన్నందుకు ముమ్మా కృష్ణమాచారి (పంతులు), స్వామి తాతారావులను జ్యుడిషియల్ సెకండు క్లాసు మేజిస్ట్రేటు శ్రీ కె. ఎల్ నరసయ్య ఈ రోజున ఒక్కొక్కరికి 6 నెలలు కఠిన శిక్ష విధించారు.

పంతులు అని మారు పేరుగల కృష్ణమాచారిది తుని. తాతారావుది పెడన. వీరిద్దరు విజయవాడలో ఉంటూ రైళ్లలో ప్రయాణీకులకు ప్రక్కవేస్తూ స్థలం రిజర్వు చేస్తు జీవనం చేస్తున్నారట.

ఫిబ్రవరి 27 రాత్రి 2—30 గంటలకు అనగా 28 ఉదయం 2—30 గంటలకు సదరన్ ఎక్స్‌ప్రెస్‌లో స్పెషల్ పి. డబ్ల్యు. డి. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎ. నాగేశ్వరరావు విజయవాడలో దిగి గాంధి నగరం వైపు ఫుట్‌పాత్‌లో తన చేతిలో నున్న సూటుకేసు పెట్టి, తన కోసం కారు వస్తుందనే నమ్మకంతో కారు పార్కులో విచారించి వచ్చే టప్పటికల్లా సూటుకేసు లేదు.

అందులో 2700 రూపాయల నోట్లు. పబ్లిక్ వర్క్స్ శాఖ చెక్‌బుక్కు, గుడ్డలు ఉన్నాయి. డబ్బు మాత్రం సూటుకేసులో ఒక జేబ్ సంచిలో ఉంది.

విజయవాడ నెం 5 పోలీస్ డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. సాంబిరెడ్డి కేసు దర్యాప్తు చేసి ముద్దాయిలను పట్టుకున్నారు. 600 రూపాయలను మార్చి 1వ తేదీన నగలు కొన్నారు. 100 రూపాయలను కొత్త బిందెలు, గిన్నెలు వగైరా కొన్నారు. మిగతా డబ్బు గుడ్డలు, అన్నిటితో సహా సూటుకేసును పూడ్చి పెట్టారు.

విజయవాడ, మార్చి 24: ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకార సమ్మేళనం అధ్యక్షులు శ్రీ అరాధ్యుల అప్పారావు నాయకత్వాన 20 మంది స్వర్ణకారుల బృందం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి ఒక మెమొరాండం సమర్పించటానికి హైదరాబాదు వెళ్ళారు.

కృష్ణాజిల్లాలో కలరా వ్యాధిపూర్తిగా అదుపు

శాసనసభలో ఆరోగ్యశాఖామంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 24 :

మార్చినెల మొదట్లో కృష్ణాజిల్లాలో వ్యాపించిన కలరా వ్యాధిని నిరోధించటానికి సకల చర్యలు గైకొనబడినవనీ, యిప్పుడు పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నదనీ నేడు శాసన సభలో రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ పేర్కొన్నారు.

కృష్ణాజిల్లాలో కలరా పరిస్థితిపై కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరావు శాసనసభలో తెచ్చిన సావధాన తీర్మానంపై ప్రసంగిస్తూ ఆరోగ్యశాఖామంత్రి ఈనెలలో లరా అంటువ్యాధి రూపంలో కృష్ణాజిల్లాలో 8 పంచాయతీ సమితులలోని 33 గ్రామాలలో వ్యాపించింది. 6—3—65 నాటికి యీ వ్యాధి 119 మందికి సోకింది, 53 మంది చనిపోయినారని తెలియజేశారు.

హఠాత్తుగా యిట్లా కలరా వ్యాపించటానికి కారణం బహుశా రెండోపంట కోతలకై కూలీలు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి పోవటమైనా కావచ్చు, లేదా శివరాత్రి పండుగ సందర్భంగా యాత్రికులు ఒకచోటనుండి మరోచోటికి పోవటమైనా కారణం కావచ్చునని ఆయన అన్నారు.

ఈ వ్యాధి నిరోధానికి గైకొనబడిన చర్యలను వివరిస్తూ, విజయవాడ, గుంటూరులలో ప్రజారోగ్యశాఖ సిబ్బందిని మొత్తం కేంద్రీకరింప చేయటం జరిగిందనీ, అప్పటికప్పుడే హైదరాబాదులోని వ్యాధినిరోధక శాఖ ఉన్నతాధికారి 70000 సి.సి. వ్యాక్సిన్‌ను సరఫరా చేశారని ఆయన అన్నారు.

గుంటూరు ప్రాంతానికి చెందిన న్యూట్రిషన్ దళాన్ని మోటారుబండిలో సహా కలరా నిరోధక చర్యలకై కృష్ణాజిల్లాకు పంపటం జరిగింది. జిల్లాలో జరిగే కలరా నిరోధక చర్యలపై అజమాయిషీ వహించే నిమిత్తం విజయవాడలోని కలరా ప్రాంతీయ అధికారిని మచిలీపట్నం వెళ్ళమని ఆదేశించటం జరిగింది. కలరా సోకిన రోగుల చికిత్సార్థమై జిల్లా ఆరోగ్యశాఖాధికారి ఆసుపత్రులలో అదనపు సౌకర్యాలు సమకూర్చారని ఆరోగ్య శాఖామంత్రి తెలియజేశారు.

"విజయవాడ తాలూకాకు సంబంధించి నంతవరకు ఇబ్రహీంపట్నం, కొండపల్లి, దేవరపల్లి గ్రామాలలో ఈ వ్యాధి సోకింది. ఈ గ్రామాలు ఒక్కొక్కదానిలో యిద్దరికి సోకటం, ఆ యిరువురు చనిపోవటం జరిగింది. విజయవాడలో పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నది. 6 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు 13 మంది కలరాసోకి 4 గురు చనిపోయారు. ఆటుతరువాత యింతవరకు ఎవరికీ కలరా సోకినట్లు వార్తలు అంద లేదు. ఇదేకాలంలో కంకిపాడు, గన్నవరం సమితులనుండి కలరా సోకిన 12 మందిని విజయవాడ తీసుకువచ్చి ఆసుపత్రిలోచేర్చారు.

"కలరా నిరోధక చర్యలతోపాటు, రోజుకు యిరవై నాలుగు గంటలూ కలరా సోకిన రోగులకు సేవచేయటానికై విజయవాడ ఆసుపత్రిలో పనిచేయటానికి ప్రత్యేక సిబ్బందిని ప్రభుత్వం నియోగించింది. వీరిలో యిద్దరు ఆరోగ్యశాఖాధికారులు, ఒక కలరా యిన్‌స్పెక్టరు, నలుగురు వైద్య శిక్షణ పొందిన జవానులూ వున్నారు. ఈ ఆసుపత్రి అధికారి కోరికపై 104 సీసాల మామూలు సెలైన్, 120 సీసాల గ్లూకోజు సెలైన్ కలరా తగిలిన వారికి చేసే వైద్యంలో పనికి వచ్చే యితర ఔషధాలు మునిసిపాలిటీ సరఫరా చేసింది. విజయవాడలోని కీలక ప్రాంతాలలో మునిసిపల్ వైద్యసిబ్బంది 2000 మందికి కలరా యింజక్షనులు యిచ్చారు. మునిసిపల్ వైద్యాధికారి వద్ద 15000 డోసులు కలరా వాక్సిన్ వున్నది. ఈ వ్యాధి ప్రబలిపోతే నిరోధించటానికి అవసరమైన మందులన్నీ ఆయనవద్ద వున్నాయి.

విజయవాడలోని 6 వార్డులలో కలరా ప్రబలిందనీ, అవసరమయిన చర్యలన్నీ తీసుకొనబడినాయనీ, యిప్పుడు పరిస్థితి పూర్తిగా అదుపులో వుందనీ విజయవాడ మునిసిపల్ వైద్యశాఖాధికారి తెలియజేశారు.

"పరిస్థితిని పరిశీలించి ఒక నివేదిక సమర్పించమని ఆరోగ్యశాఖ ప్రధానాధికారి, అసిస్టెంటు ఎపిడమాలజిస్టు డా. ఎం. పి. అప్పారావును విజయవాడ, మచిలీపట్నం పంపారు" అని శ్రీ వై. శివరామప్రసాద్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

ప్రధానితో పంజాబ్ ముఖ్యమంత్రి భేటీ

న్యూఢిల్లీ, మార్చి 23 : పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్, అంతరంగిక శాఖామంత్రి శ్రీ దర్బారీసింగ్ నేడు ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిని వేర్వేరుగా కలుసుకొన్నారు.

కైరాన్ హత్య కేసు విషయంలో దర్యాప్తు పురోగతిని గురించి వారిరువురు ప్రధానికి వివరించినట్లు తెలుస్తున్నది.

—:o:—

రష్యా ఉప విదేశాంగ మంత్రిగా శ్రీ ఇల్యిచేవ్ నియామకం

మాస్కో, మార్చి 23: సోవియట్ ఉప విదేశాంగ మంత్రిగా శ్రీ రియొనిడ్ ఇల్యిచేవ్ నియమించబడినట్లు టాస్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

శ్రీ ఇల్యిచేవ్ ఇంతవరకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీలో కళా సాహిత్యరంగాల కార్యదర్శిగా ఉంటున్నారు.

విశ్వవిద్యాలయాల చటానికి సవరణ

(1 వ పేజీ తరువాయి)

వాళ్ళను, యిద్దరు బయటివారిని నిర్బంధించటం జరిగింది. యింకా పోలీసు బందోబస్తు జరుగుతున్నది. ఇప్పుడు ప్రధాన గిడ్డంగులకు చుట్టూ ఎత్తైన గోడలు కట్టి, పహరా హెచ్చు చేశారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

తిరుపతిలో నిర్మింపబోయే కేంద్ర సంస్కృత విద్యాసంస్థకు అదనంగా స్థలాల కేటాయింపు జరగాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని కోరింది. ఇప్పటికప్పుడే తిరుపతి దేవస్థానం 8 ఎకరాల భూమిని దీనికి కేటాయించింది. మిగతా స్థలం యిచ్చే విషయం చిత్తూరు కలెక్టరు పరిశీలిస్తున్నారు.

శ్రీ వేమయ్య అడిగిన మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ, తెలుగు పండితుల జీతాలను పెంచే ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో లేదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

కేరళలో రాష్ట్రపతి పాలన కొనసాగింపుపై ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

శ్రీ నందా రాజ్య సభలో, సహాయ మంత్రి శ్రీ పాణీ ప్రకటనలు చేశారు.

రాష్ట్రపతి అధికార ప్రకటన ప్రతులను ఉభయ సభలలో సమర్పించారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్, తిరుగుబాటు కాంగ్రెస్, సంయుక్త సోషలిస్టు పార్టీ, ముస్లింలీగ్ నాయకులతో సమగ్రమైన చర్చలు జరిపిన మీదటనే, మంత్రివర్గ నిర్మాణం ఏ పార్టీకి సాధ్యపడదని కేరళ గవర్నర్ నివేదించారని శ్రీ నందా లోక్ సభలో వివరించారు.

కేరళ రాష్ట్రపతి పాలన కొనసాగింపునకు గవర్నర్ సిఫార్సు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసే ఏ మంత్రి వర్గాన్ని బలపరచడం కాని, అందులో తాము చేరడం కాని జరగబోదని ముస్లింలీగ్, కేరళ తిరుగుబాటు కాంగ్రెస్ గవర్నర్‌కు స్పష్టంగా తెలిపాయని, ఆయన అన్నారు.

ఇటీవలి ఎన్నికలలో పార్టీలకు లభించిన స్థానాలను, సుస్థిర మంత్రి వర్గం ఏర్పాటుకు తాను చేసిన యత్నాలను గవర్నర్ తమ నివేదికలో పేర్కొన్నారు.

ఏ పార్టీ లేక కొన్ని పార్టీల సంఘటన, మంత్రి వర్గం ఏర్పాటుకు అవసరమైనంత బలాన్ని సమకూర్చుకో జాలనే అభిప్రాయాన్ని గవర్నర్ తమ నివేదికలో పేర్కొన్నారు.

లోక్‌సభలో శ్రీ నందా ప్రకటన చేయగా "సిగ్గు, సిగ్గు" అని ప్రతిపక్ష సభ్యులు కొందరు అరిచారు. ప్రభుత్వం నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమా కాదా అనే విషయంతో తనకు ప్రమేయం లేదని సభాపతి రూలింగ్ ఇవ్వడం పట్ల విరసనగా సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ మధులిమాయె సభ నుండి నిష్క్రమణ జరిపారు.

ఎన్నికల అనంతరం కేరళ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన వైఖరి పట్ల అన్ని ప్రతిపక్షాల నాయకులు తీవ్ర ఆక్షేపణ తెలిపారు.

నిర్ణయంపట్ల మితవాద కమ్యూనిస్టు వర్గ నాయకుడు హిరేన్ ముఖర్జీ "విస్మయం" ప్రకటించారు. పార్లమెంటును సంప్రదించకుండా ప్రభుత్వం ఈ చర్య గైకొనడం పట్ల ఆయన ఆక్షేపణ తెలిపారు.

రాజ్య సభలో కూడా ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆక్షేపణ తెలిపారు.

రష్యన్ భాషలో నెహ్రూ ఆత్మకథ

మాస్కో, మార్చి 23 : రష్యన్ భాషలో ఉన్న శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆత్మకథను అయిదు సంపుటాలుగా, లెనిన్‌గ్రాడ్‌కు చెందిన శ్రీమతి గాలీషెవ్‌సోవా, ఆమెకుమార్తె కుమారి నటాషా షెవ్ సోవా, స్వయంగా చేతోవ్రాసి, శ్రీమతి ఇందిరా గాంధీకి పంపించారు.

1955లో ప్రారంభమైన ఆ వ్రాత కార్యక్రమం పూర్తి కావటానికి రెండు సంవత్సరాలు పట్టిందట.

"బ్రిటిష్ సామ్రాజ్య వాదులు శ్రీ నెహ్రూను అహ్మద్ నగర్ కోటలో నిర్బంధించినప్పటి నుంచి ఆయన జీవితం గురించి మేము శ్రద్ధగా చదవ నారంభించాము. '55లో వారు మాలెనిన్ గ్రాడ్‌కుటీరానికి వచ్చినప్పటి దృశ్యాన్ని మేము మర్చి పోలేము" అని వారన్నారు.

రసాయనాల ఇంజనీరుగా పని చేస్తున్న ఆ తల్లి, వాటర్ టర్బైన్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న ఆమెకుమార్తె, నిన్న ఇక్కడ ప్రారంభమైన నెహ్రూ ప్రదర్శనకు హాజరైనారు.

మే రెండున హిందూపురంఉపఎన్నిక

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, మార్చి 24— శ్రీ రామకృష్ణారెడ్డి మృతి కారణంగా హిందూపురం నియోజకవర్గంనుంచి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు జరగవలసిన ఉప ఎన్నిక తేదీని ఎన్నికల సంఘం నిశ్చయించింది.

ఏప్రిల్ 6 వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. ఏప్రిల్ ఎనిమిదవ తేదీన నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 12 వ తేదీలోగా అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకొనవచ్చును. ఎన్నిక అవసరమైన పక్షంలో మే 2తేదీన పోలింగ్ జరుగుతుంది.

పోరు.

ఈస్ట్‌కోస్ట్ ఫ్లోర్‌మిల్స్ — డైరెక్టరు శ్రీమద్ది రంగనాథశాయి (కుడివైపు చివర), మద్ది సుదర్శనం--(కుడినుండి మూడవవారు,) మేనేజింగ్ డైరెక్టరు—శ్రీయుతులు ఎస్. కె. పాటిల్, టి. టి. కృష్ణమాచారి, సుబ్రహ్మణ్యం, మహావీర్‌త్యాగి మొదలగు కేంద్ర మంత్రులతో

రామగుండం, కొత్తగూడెం విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాలు

ప్రణాళికా సంఘం ఆమోదం : దిగువ సీలేరు ప్రాజెక్టుకుకూడాఅనుమతి : కె.ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 24 :

ప్రణాళికా సంఘం ఆమోదించిన విద్యుచ్ఛక్తి పథకాల జాబితాను కేంద్ర మంత్రి డాక్టర్ కె ఎల్. రావు నేడు రాజ్యసభకు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ లోని రామగుండం, కొత్తగూడెం విస్తరణ పథకాలూ దిగువ సీలేరుజల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు జాబితాలో కలవు.

మొత్తం 34,21,000 కిలోవాట్లు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే నాల్గవ ప్రణాళిక విద్యుదుత్పాదక పథకాలలో (దీనిలో 760000 కిలోవాట్లు అయిదవ ప్రణాళికకు సాధింపబడగలదు.) 19 పథకాల విషయంలో ముందుగానే చర్య తీసుకోవడానికి ప్రణాళికా సంఘం ఇంతవరకూ అనుమతి ఇచ్చింది.

సుమారు 4,00000 కిలోవాట్ల ఉత్పత్తి శక్తిగల కల్పకం అణు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు అయిదవ ప్రణాళికలో ఉత్పత్తి ప్రారంభించ గలదు.

200000 కిలోవాట్లు ఉత్పత్తిచేసే రాణాప్రతాప్‌సాగర్ అణువిద్యుచ్ఛక్తిఉత్పత్తికేంద్రం రెండవ దశ కూడా అయిదవ ప్రణాళికలోనే ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

మూడు లక్షల కిలోవాట్ల ఉత్పత్తిశక్తిగల కోయినా ప్రాజెక్టులో సగం ఉత్పత్తి నాల్గవ ప్రణాళికలోను, మిగిలినది అయిదవ ప్రణాళికలోను సాధించబడుతుంది.

ఆ విధంగా నాల్గవ ప్రణాళికా కాలంలో నిర్వహించే పథకాలవల్ల కలిగే ప్రయోజనం 26,61,000 కిలోవాట్లమేర ఉండగలదు.

నాల్గవ ప్రణాళికకు సంబంధించిన మరికొన్ని విద్యుచ్ఛక్తి పథకాలవిషయంలో ముందు చర్య తీసుకోనడానికి అనుమతించే విషయం ప్రణాళికా సంఘం పరిశీలనలో ఉన్నది.

ప్రణాళికా సంఘం ఆమోదించిన పథకాల జాబితా ఇది.

ఆంధ్ర ప్రదేశ్: రామగుండం విస్తరణ పథకం (200000 కిలోవాట్లు) కొత్తగూడెం విస్తరణ పథకం (120000 కిలోవాట్లు) దిగువ సీలేరు జలవిద్యుచ్ఛక్

ది ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు.

* ద్వితీయ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధము *

పిలువైన యంత్రముల అమ్మకము

ప్రత్యేక ధాన్యపు (రయర్స్)-(రయింగ్ యూనిట్లు, స్క్రూ కన్వేయరు, ఎలివేటర్లు లో (పెషర్ హాప్స్, ఛాఫ్ ఫీడెడ్ ఫర్నేస్ మరియు అనేక యితర పరికరములు కలిగియుండుటా ధాన్యము లోని తడిని తావలసిన మేరకు తగ్గించగలవు. విద్యుత్ పొదుపు నడపగలవు. ఇంకా యంత్రపరికరములు, ఛాఫ్ కట్టర్స్ & సూయింగ్ మెషిన్ స్టాండ్స్ వగైరా.

తయారు చేయువారు:

మె॥ న్యూ జమీందార్ ఫౌండ్రి (రిజిస్టర్డు),
జి. టి. రోడ్,
బాటాలా - (పంజాబ్)
లేక
పోస్టు బాక్సు 1065, ఢిల్లీ.

శ్రీ మద్ది సుదర్శనం
(మేనేజింగ్ డైరెక్టర్)

శ్రీ ఎస్. పి. వీరమణి
జాయింట్ మేనేజింగ్ డైరెక్టరు

శ్రీ రామ్‌నారాయన్ వీరమణి
(డైరెక్టర్)



శ్రీ రామనారాయన్ చౌదరి
(డైరెక్టర్)

గోధుమలు, గోధుమల నుండి తయారగు పదార్థముల ప్రాశస్త్యము

ఫ్యాక్టరీ స్థాపన, పురోభివృద్ధి

ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ అనే యీ సంస్థయొక్క రోలర్ ఫ్లోర్ మిల్లు 1963 మార్చిలో సరిగా యీరోజే ఉత్పత్తి ప్రారంభించింది. ఆనాడు యీ సంస్థ పిండి మరల పరిశ్రమయందు అనుభవజ్ఞులై కొందరు వ్యాపార దూరదృష్టి పరిశీలించగా ఆంధ్రప్రదేశ్ (ప్రజలకు, ముఖ్యముగా ఉత్తర సర్కార్ (ప్రజలకు సేవజేయుటకై స్థాపించబడినది. ఈ సంస్థ యొక్క జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, న్యూఢిల్లీ వాస్తవ్యులు శ్రీ ఎస్. పి వీరమణి. వీరికి పిండిమరల పరిశ్రమలో అపార అనుభవము, (ప్రవేశము లేదు. వీరికి ఉత్తర ఇండియాలో అనేక చోట్ల ఇలాంటి పిండి మరలు గలవు. ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ గుంటూరు వాస్తవ్యులు, శ్రీ మద్ది సుదర్శనం. వీరికి వ్యాపార నిర్వహణయందు మిక్కిలి చొరవ, పేర్పు గలదు. ఈ కంపెనీ యీ రెండు యేండ్లలోగా విజయవంతముగా నడిచేయుచుండుటకు వీరిరువురు ముఖ్యకారకులు. ఈ కంపెనీ మిక్కిలి (శేష్ఠమైన 'బాలాజీ' బ్రాండ్ గోధుమ పదార్థము ను తయారు చేయుటకు, అవసరమైన గట్టి యేర్పాట్లన్నియు చేసియున్నారు.

ఈ ఫ్యాక్టరీ, ఆంధ్రదేశములో యిట్టి వాలోకెల్ల మొదటిది. మరియు దక్షిణ ఇండియాలో గల సింగిల్ మరా సింగిల్ యూనిట్లలో కెల్ల పెద్దది. ఆంధ్ర దేశములో, అధునాతనమైన పద్ధతిలో యేర్పరచబడిన పిండి

శ్రీ మద్ది సుబ్బారావు
(గుంటూరు ఆఫీస్ ఇన్-ఛార్జి)

యిది ఒక్కటే అని చెప్పుటలో అతిశయోక్తి యేమాత్రము లేదు. దీని కపాసిటీ 24 గంటల కాలమునకు 120 టన్నులు.

ఈ మిల్లు ఈ (ప్రాంతమందలి వారి కందరకు గోధుమనుండి తయారగు పదార్థములను అందించి, సంతృప్తికరముగా సేవచేయుచున్నను, దీనికికూడా కొన్నిబాధల రాకతప్పలేదు కొంతకాలంగా ఇండియాలో చాలినంత గోధుమలు లేనందున యిచ్చట ఉత్పత్తి మందగించింది - అందువలన కాంక్షించువారికు అవసరమైనంత యివ్వలేకున్నారు. అరకాలములోనే ఈ స్థితి తొలగి, (ప్రజావసరములకు తగినంత, (శేష్ఠమైన సరుకు, అత్యంత ఆధునిక పద్ధతులలో తయారుచేసి, అందజేయగలమని యీ మిల్లు నిర్వాహకులు ఆకాంక్షించుచున్నారు.

ఆంధ్రప్రదేశ్‌నందు పిండి మరల అభివృద్ధి, ఆవశ్యకత

ఇండియాలోని ఆహారధాన్యములలో బియ్యము, జొన్న, రాగులు వగైరాల తరువాత అతి ముఖ్యమైన ఆహారధాన్యం గోధుమ. నమ పిల్లల ఆహారానకు యిది యెంతో అవసరమైనదని అందరు గుర్తించియున్నారు. చాలా కాలంగా గోధుమ ఆహారంగా ఉత్తర ఇండియాలోను, మధ్య ఇండియాలోను మాత్రమే వాడుతూ వుండగా, ఇతర ప్రాంతములవారు బియ్యము, యితర రకముల ధాన్యములు ఆహారంగా వాడుచున్నారు. (ప్రపంచంలో గోధుమ పండించే (ప్రధాన దేశములలో ఇండియా కూడా ఒకటి అని చెప్పడం ఇప్పటి చాలా అవసరం. రెండవ (ప్రపంచ చయుద్ధకాలములో యుద్ధ కొరత మనకు అనుభవానికివచ్చింది ఇప్పుడు దక్షిణ ఇండియాలో కూడా గోధుమ ఆహారం (ప్రవేశపెట్టవలసివచ్చింది. గోధుమ ఆహారంగా ఉపయోగించవలసినదని (ప్రభుత్వము చేసిన ప్రచారం

శ్రీ మద్ది రామకృష్ణ
(ఫ్యాక్టరీ-ఇన్-ఛార్జి)

ఫలించింది. ఇటీవలి యేండ్లలో ధాన్యంఉత్పత్తి తక్కువైనందున, (ప్రజలు తమ నిత్య వాడుకకు, గోధుమలను, గోధుమనుండి తయారైన పదార్థములు - పిండి, సూజి, వాడుటకు అల

శ్రీ మద్ది రంగనాథరాయి (డైరెక్టర్)

వాటు పడ్డారు. గతకొలమందు యీ గోధుమ పదార్థాలు, విందులో పెండ్లిళ్లలో తప్ప యితర దినములలో వాడేవారు కారు. ఈ విధముగా పెరిగిన గోధుమ వాడకంలోను, దేశంలోని యీ (ప్రాంతములో పలాంట్ మిల్లు యొక్క స్థాపన అవసరమైనది. అధ్యక్షులు, ఆంధ్రదేశంలోని పెద్దక్షమములు, ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని, పిండి మరను స్థాపించారు. లోపల

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, Gandhinagar, Vijayawada. Editor S. Sambhu Prasad. Phone 272; Hyderabad:42703

ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్
గుంటూరు
వారు జరుపుకుంటున్న ద్వితీయ వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకుని మా శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

మెసర్స్ వి. వి. రమణాజి & కంపెనీ
స్టాకిస్టులు: "బాలాజీ" బ్రాండ్ మైదా, రవ్వ వగైరా
విజయనగరం.

ది ఈస్టకోస్ట్ ఫ్లోర్ మిల్స్ (ప్రై) లిమిటెడ్
గుంటూరు
★
వారికి సర్వదా
* విజయమును,
* అభ్యుదయమును
ఆశిస్తున్నాము
★
శ్రీ మురళీ కృష్ణా లారీ సర్వీస్ ఆఫీస్
కెనాల్ రోడ్ - విజయవాడ-1.

* శుభాకాంక్షలు *
ఈస్ట్‌కోస్ట్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్,
గుంటూరు.
వారి ద్వితీయ వార్షిక మహోత్సవ సందర్భమున
వారి పురోభివృద్ధిని ఆకాంక్షిస్తున్నాము
మె॥ కారుమూరి సత్యం & సన్స్,
జనరల్ మర్చంట్స్
స్టాకిస్టులు: 'బాలాజీ' బ్రాండ్ మైదా, రవ్వ వగైరా
రాజమండ్రి.

ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ ప్రై॥ లి॥
గుంటూరు వారి
ద్వితీయ వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకొని
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
తెలియజేస్తున్నాము
—:0:—
బచ్చు కోటయ్య & కంపెనీ
పోస్టు బాక్సు నెం: 91, విజయవాడ.
ధాన్యములు, పప్పులు, గోధుమలు, గోధుమ పదార్థములు బొబ్బరి నూనె వగైరా వర్తకులు
తంతి: "Grains" — టెలిఫోన్: ఆఫీసు: 356
నివాసం: 2605

ద్వితీయ వార్షికోత్సవ సందర్భమున
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లి॥
గుంటూరు
వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
—o—
"బాలాజీ" బ్రాండ్ మైదా, రవ్వ, అటా వగైరా
స్టాకిస్టులు
* మెసర్స్ గుర్రం శ్రీరాములు, గార్లపాటి ఆంజనేయులు అండ్ కం॥, గుంటూరు
* మెసర్స్ గుడివాడ లక్ష్మీనారాయణ, గుంటూరు
* మెసర్స్ నంబూరు పార్థసారథి అండ్ కం॥, గుంటూరు

ది ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్
గుంటూరు వారి
ద్వితీయ వార్షిక మహోత్సవ సందర్భమున
మా శుభాకాంక్షలు
జె. కుషాల్‌దాస్ & కంపెనీ,
మెషినరీ మర్చంట్స్ & కాల్ టెక్స్ డిస్ట్రిబ్యూటర్సు,
కాన్వెంట్ హిల్, గాంధీ పార్కు దగ్గిర, పోస్టుబాక్సు నెం. 15,
విజయవాడ-1.
బ్రాంచీలు:- వరంగల్ * విజయనగరం
తంతి: JEKHUSHAL ● ఫోన్: ఆఫీసు 163 నివాసం 2010 & 870

ది ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ (ప్రై) లిమిటెడ్
గుంటూరు వారి ద్వితీయ వార్షిక మహోత్సవ సందర్భమున
మా శుభాకాంక్షలు.
●
అధునాతనమైన
రోలర్ ఫ్లోర్ మిల్
యంత్రములకు
మాతో సంప్రదించండి
ట్రేడ్ రెప్రజెంటేషన్
ఆఫ్ ది
జాన్ స్టోవర్
సెపిలిస్ట్ రిపబ్లిక్
●
హెడ్ ఆఫీసు:
65 గోల్ఫ్ లింక్ ఏరియా,
న్యూఢిల్లీ
●
బ్రాంచీలు:
బొంబాయి
కలకత్తా
మద్రాసు

ఈరోజున
2వ
వార్షికోత్సవ శుభ సమయమున
మా అభివృద్ధికి సహకరించిన మా ఖాతాదారులకు, హితైషులకు అభిమానులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలను అందజేయుచున్నాము.
మీ యందరి సహకారమును భవిష్యత్తులో గూడా అభిలషించుచున్నాము.
బాలాజీ బ్రాండ
* మైదా * అట్టా * రవ్వ
తెలివిగల గృహిణులు, హోటలు యజమానులు, బేకరీల యజమానులు, వీటితో రుచికరమైన పదార్థములను తయారుచేయుచున్నారు.
డైరెక్టర్లు:
శ్రీ మద్ది సుదర్శనం, గుంటూరు
శ్రీ యస్.పి. విర్మాని, న్యూఢిల్లి
శ్రీ రామ్‌నారాయణ్ విర్మాని, న్యూఢిల్లి
శ్రీ రామ్‌నారాయణ్ చౌదరి, న్యూఢిల్లి
శ్రీ మద్ది రంగనాథ రాయి, గుంటూరు
ది ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ (ప్రైవేట్) లిమిటెడ్
పి. బి. నెం. 123, గుంటూరు (A. P.)
ఫ్యాక్టరీ: తాడేపల్లి
SWASTIK

ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్
గుంటూరు
వారి ద్వితీయ వార్షిక మహోత్సవ శుభసమయమున
మా హృదయపూర్వక అభినందనలు
బొండాడ బంగారాజు & సన్స్
ఏజెంట్స్ & డిస్ట్రిబ్యూటర్స్:
స్టాకిస్టులు: "బాలాజీ" బ్రాండ్ మైదా, రవ్వ వగైరా
భీమవరం (ప. గోదావరి జిల్లా) ఆంధ్రప్రదేశ్